APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 01-12-2024 | సంపుటి : 15 | సంచిక : 145 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## సింగరేణి స్కానర్!

అరచేతిలో సింగరేణి సమస్త సమాచారం

2లో



## ములుగు జిల్లాలో మావోయిస్టులపై వ్యతిరేకత!

ఆదివాసి ఐక్యవేదిక ములుగు జిల్లా పేరిట కరపత్రాల కలకలం

2లో

## తెలంగాణ తల్లి విగ్రహ విధ్వంసానికి కుట్ర!



- కాంగ్రెస్ సర్కారు తీరుపై బీఆర్ఎస్ నేత దాసోజు విమర్శలు
- రేవంత్ తెలంగాణపై విషం చిమ్ముతూ నెగటివ్ మైండ్‌సెట్ పాలన
- ఆయన తీరు శాడిస్టు, సైకోపాత్‌లా ఉందనీ ఘాటు వ్యాఖ్యలు
- దీక్షాదివస్ విజయవంతంపై ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- అశోక చిహ్నంలోని సింహాల రూపాన్ని మార్పు ఒప్పుకోని రాహుల్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** రేవంత్ రెడ్డి తెలంగాణపై విషం చిమ్ముతూ, నెగటివ్ మైండ్‌సెట్‌తో పాలన సాగిస్తున్నారు.తెలంగాణ తల్లి విగ్రహం మార్పు విషయమై ఆయనకు సరైన అవగాహన లేదని తేలింది.తెలంగాణ తల్లి రూపం అంటే ఒక్క విగ్రహం కాదు, అది ఉద్యమ ఆత్మ ప్రతిబింబం. 2006లో కేసీఆర్ ఎంపీ, కేంద్ర మంత్రి పదవులకు రాజీనామా చేసినప్పుడు తెలంగాణ తల్లి రూపకల్పనపై ప్రత్యేకంగా చర్చించి, అది తెలంగాణ ఆత్మను ప్రతిబింబించేలా రూపొందించారు.రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని విధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు.

**ఆయన తీరు శాడిస్టులా ఉందని విమర్శ**

తెలంగాణ విగ్రహ మార్పు అనేది తెలంగాణ వ్యతిరేక శక్తులకు కొమ్ము కట్టడమే.విగ్రహ మార్పు అనేది తెలంగాణ ఉద్యమ చరిత్రకు తూట్లు పొడిచే ప్రయత్నం. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అశోక చిహ్నంలోని సింహాల రూపాన్ని మార్చినప్పుడు రాహుల్ గాంధీ


మిగతా 2వ పేజీలో...

## కేటీఆర్ ఫ్లైట్ మోడ్!



- రాజకీయాలకు షార్ట్ బ్రేక్ అంటూ ట్వీట్
- విరామం ప్రకటించిన బీఆర్ఎస్ ఉపనేత
- ఊరెళ్లిన తర్వాతనే ట్వీట్ పెట్టారంటున్న గులాబీలు
- వైరల్‌గా మారిన కేటీఆర్ ట్వీట్

2లో





## ఇంటికో ఉద్యోగం!

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన ప్రకటన
- అమిస్తాపూర్‌లో రైతు పండుగ సభలో హామీ
- రుణమాఫీపై బీజేపీ, బీఆర్ఎస్‌కు సీఎం సవాల్
- ఏ రాష్ట్రం కూడా చేయని విధంగా రుణమాఫీ చర్చకు ప్రధాని, మాజీ సీఎం సిద్ధమా? అని ఛాలెంజ్
- లగచర్లలో ఎకరాకు 20 లక్షలతో భూసేకరణ చేస్తాం!
- సీఎంగా ఉన్న తానే కేసుల నుంచి తప్పించుకోలేను మీరెంత?
- బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మి కేసుల్లో ఇరుక్కోవద్దు
- బీఆర్ఎస్ ప్రభుత్వం ఓఆర్ఆర్‌ను అమ్మి రుణమాఫీ!
- మహబూబ్‌నగర్‌ను వలసల జిల్లా చేసింది కేసీఆరే!



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** శనివారం మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో రైతు పండుగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా చేయని విధంగా రుణమాఫీ చేశామని అన్నారు. దేశ చరిత్రలోనే ఇది తొలిసారి అని తెలిపారు. దీనిపై చర్చించేందుకు తాను సిద్ధమని ప్రధాని మోడీ,మాజీ సీఎం కేసీఆర్ సిద్ధమా? అని ఛాలెంజ్ చేశారు.మొత్తంరాష్ట్రంలోని 25 లక్షల రైతు కుటుంబాలకు రుణమాఫీ చేశామని అన్నారు. మహబూబ్‌నగర్‌ను వలసల జిల్లా చేసింది కేసీఆరే అని మండిపడ్డారు. ప్రజలు పదేళ్లు అధికారం ఇచ్చినా పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఓఆర్ఆర్‌ను

మిగతా 2వ పేజీలో...



## ప్లీజ్ నాన్న చంపొద్దు!

- కాళ్లు పట్టుకున్నా కనికరించని దుర్మార్గుడు
- అప్పులబాధతో కూతుళ్లను చంపిన కిరాతకుడు

2లో



2లో

## ఏపీకి తుపాను ఎఫెక్ట్

- పలు విమానాలు రద్దు
- శంషాబాద్‌లో నిలిచిన ఫ్లైట్లు

ఆంధ్రప్రదేశ్లో తుఫాన్ కారణంగా పలు విమానాలు విమానాలు రద్దు చేయడం జరిగిందని ఏర్పోర్ట్ అధికారులు తెలిపారు .

## మతి లేని మాటలు!

- మంత్రుల వ్యాఖ్యలపై ఆర్ఎస్పీ మండిపాటు
- సమస్యను పక్కదారి పట్టించేలా కుట్రలు
- వందల కోట్లు వృథా చేసినట్టు తేలితే జైల్లో పెట్టండి!
- ఫుడ్‌పాయిజన్‌పై బీఆర్ఎస్ గురుకుల బాట ఆగదు
- చిత్తశుద్ధి ఉంటే రేవంత్ బహిరంగ చర్చకు రావాలి
- నాణ్యమైన విద్య అందించడంలో కేసీఆర్ ప్రభుత్వానిది ప్రపంచ రికార్డు
- విద్యార్థులను చంపడంలో రేవంత్‌రెడ్డి వరల్డ్ రికార్డు




**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** రాష్ట్ర కాంగ్రెస్ నేతలు గురుకులాల పైనా, వ్యక్తిగతంగా తనపైనా మతిస్థిమితం లేని వ్యాఖ్యలు చేశారని రాష్ట్ర గురుకుల విద్యాలయాల సంస్థ మాజీ కార్యదర్శి బీఆర్ఎస్ నేతఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ అంటే బీర్లు, బిర్యానీ ఉండాల్సిందేనని గతంలో వ్యాఖ్యానించిన ఆమె తన చిత్తశుద్ధిని శంకిస్తే ఎలా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా, ఎంత మంది పోలీసులను పెట్టినా బీఆర్ఎస్ చేపట్టిన గురుకుల బాట ఆగబోదని స్పష్టంచేశారు. శనివారం నుంచి చేపట్టనున్న బీఆర్ఎస్ గురుకుల బాట, మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు, ప్రభుత్వ విద్యాలయాల్లో నడుస్తున్న పరిణామాలపై ఆయన ఒక ఇంటర్వ్యూ లో మాట్లాడారు. గురుకుల బాట అని చెప్పగానే కాంగ్రెస్‌కు

మిగతా 2వ పేజీలో...



## మునుగోడులో చిన్న నీటి వనరుల పటిష్టతకు ప్రణాళిక

- ప్రతి వర్షపు చినుకును ఒడిసిపట్టి చెరువులకు మళ్లించాలి
- గొలుసుకట్టు చెరువుల లింకు నాలాలను పునరుద్ధరించాలి
- వర్షపు నీటితో ప్రతి చెరువు నిండేలా చూడాలి
- ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమీక్ష
- అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు

2లో

## కొలువుల కోటకు కొత్త సార్!

### టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం నియామకం

- ఆమోదించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- డిసెంబర్ 2న వెంకటేశం బాధ్యతల స్వీకరణ
- 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బుర్రా
- రాజ్‌భవన్ సెక్రటరీ, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా విధులు
- డిసెంబర్ 3తో ముగియనున్న ప్రస్తుత చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి పదవీ కాలం






**హైదరాబాద్ - నీలగిరివార్త :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ (టీజీపీఎస్సీ)గా ఐఏఎస్ అధికారి బుర్ర వెంకటేశంను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. బుర్రా వెంకటేశం నియామకానికి సంబంధించిన ఫైల్‌పై గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సంతకం చేయడంతో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమితులవ్వడంతో ఇప్పుడున్న అన్ని పోస్టులకు బుర్రా వెంకటేశం రాజీనామా చేయనున్నారు. ఇప్పటికే ఆ యన వీఆర్ఎస్ కు దరఖాస్తు చేయడంతో దానికి ప్రభుత్వం ఆమోదం తెలపనుంది. డిసెంబర్ 2న వెంకటేశం బాధ్యతలు స్వీకరించనున్నారు. టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమితులవడం వల్ల సంతోషంగా ఉందని వెంకటేశం తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్‌సీ) చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ఈ నియామకాన్ని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శనివారం ఆమోదించారు. ప్రస్తుత ఛైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి పదవీ కాలం డిసెంబర్ 3తో ముగియనుంది. అందుకే కొత్త ఛైర్మన్ నియామకానికి ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 20 వరకు దరఖాస్తులు స్వీకరించగా, 45 దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం. వారిలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు, వివిధ వర్సిటీల ప్రొఫెసర్లు

మిగతా 2వ పేజీలో...

# కేటీఆర్ ఫ్లైట్ మోడ్!

- రాజకీయాలకు షార్ట్ బ్రేక్ అంటూ ట్వీట్
- విరామం ప్రకటించిన బీఆర్ఎస్ ఉపనేత
- ఊరెళ్లిన తర్వాతనే ట్వీట్ పెట్టారంటున్న గులాబీలు



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాను బ్రేక్ తీసుకుంటున్నట్లుగా ప్రకటించారు. వెల్ నెస్ ట్రీట్ మెంట్ కోసం తాను వెళు న్నట్లుగా ఆయన ట్వీట్ చేశారు. ప్రకృతితో సేద దీరేందుకు రీచార్జ్ అయ్యేందుకు ఆయన కొంత కాలం ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని అనుకోవచ్చు. కేటీఆర్ ఇటీవలి కాలంలో ఎక్కడకు వెళ్లాలన్నా ఆయనపై అరెస్టును తప్పించుకునేందుకు పారిపోతున్నారని ప్రచారం చేస్తున్నారు. ముందస్తుగా నిర్ణయించుకున్న ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు మలేషియా- వెళ్లాల్సిన సమయంలో ఆయనను అరెస్టు చేస్తారన్న ప్రచారం ఉద్ధృతంగా జరిగింది. దాంతో తాను పారిపోయానని ప్రచారం చేస్తారన్న ఉద్దేశంతో కేటీఆర్ ఆగిపోయారు. ఇప్పుడు అరెస్టు వార్తలు తేలిపోయాయి. రేవంత్ రెడ్డి కూడా జైలుకెళ్తే సీఎం అవుదామని ఆశపడుతున్నారని సెటైర్లు వేశారు. ఫార్ములా ఈ రేసు స్కాంకు సంబంధించి విచారణ చేసేందుకు గవర్నర్ పర్మిషన్ రాలేదు. ఇస్తారని కేటీఆర్ కూడా అనుకోవడం లేదు. లగచర్ల దాడి ఘటనలో ఆయనను అరెస్టు చేస్తారని అనుకున్నా ఆ కేసును పట్నం నరేందర్ రెడ్డి వద్దనే ఆపేస్తున్నారు. ఇలాంటి సమయంలో కేటీఆర్ కాస్త విశ్రాంతి తీసుకోడానికి ఎక్కడికైనా వెళ్లారని అనుకున్నారు. బయలుదేరి వెళ్లిన తర్వాతనే ట్వీట్ పెట్టారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. కొద్ది రోజులు అంటే ఎన్ని రోజులో చెప్పలేదు. ఎక్కడికి వెళ్తున్నారో?తెలియదు కానీ ఆయన పూర్తిగా పొలిటికల్ ఫ్రీ టైం గడుపుతారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.

# అరచేతిలో సింగరేణి సమస్త సమాచారం

## అధినేత బలరామ్ ఆవిష్కరణ

**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
ఇక పై అరచేతిలో సింగరేణి సమస్త సమాచారం అందుబాటులో ఉండేందుకు సమస్త అధినేత ఎన్. బలరామ్ నాయక్ సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. సింగరేణికి సంబంధించిన ప్రగతి, సంక్షేమం తదితర సమాచారం ఎప్పటికప్పుడు కార్మికులకు, ప్రజలకు అందుబాటులో ఉండాలనే లక్ష్యంగా సింగరేణి ప్రజా సంబంధాల శాఖ వినియోగిస్తున్న అన్ని సామాజిక మాధ్యమాల క్యూఆర్ కోడ్ లను ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్. బలరామ్ నాయక్ శనివారం సింగరేణి భవన్ వేదికగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింగరేణి ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా సింగరేణి ప్రజా సంబంధాల విభాగం నిర్వహిస్తున్న సోషల్ మీడియా వేదికలైన ఇన్



స్టాగ్రామ్, ఫేస్ బుక్, యూట్యూబ్, ఎక్స్ మరియు లింక్డ్ఇన్ లలో సింగరేణి సమాచారాన్ని ఎప్పటి కప్పుడు తెలుసుకోవచ్చని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి బొగ్గు, విద్యుత్ ద్వారా సేవలందిస్తున్న సింగరేణి తన ఉద్యోగుల సంక్షేమం, కొత్త ఉద్యోగాల కల్పన, సామాజిక బాధ్యత కార్యక్రమాలు, నిరుద్యోగులకి ఉపాధి అవకాశ శిక్షణలు, పర్యావరణహిత చర్యలు వంటి అనేక కార్యక్రమాలు చేపడుతోందని ముఖ్యంగా రక్షణ, నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తుంద న్నారు. ఈ విషయాలను ప్రతీ ఒక్కరికి పారదర్శకంగా వివరించాలన్న ఉద్దేశంతో సింగరేణి సామాజిక మాధ్యమా లకు మరింత ప్రచారం మరియు వినియోగం కల్పించడా నికి క్యూఆర్ కోడ్‌లు రూపొందించి విడుదల చేస్తున్నామ న్నారు. వీటిని గనులు, కార్యాలయాలు వివిధ శాఖల్లో బహిరంగ గోడ పత్రాలుగా కార్మికులు, స్థానికులు వీటిని స్కాన్ చేసి సింగరేణి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లను అనుసరించాలని తద్వారా సింగరేణికి సంబంధించిన సమా చారాన్ని పొందవచ్చన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ పి అం డ్ పి, పర్సనల్ జి.వేంకటేశ్వర రెడ్డి, చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ జి.ఎం (సి.డి.ఎన్) ఎస్. డి.సుభానీ పాల్గొన్నారు.

# ప్లీజ్ నాన్న చంపొద్దు!

- కాళ్లు పట్టుకున్నా కనికరించని దుర్మార్గుడు
- అప్పులబాధతో కూతుళ్లను చంపిన కిరాతకుడు

**నీలగిరివార్త - స్టేట్‌బ్యూరో :**
పల్నాడు జిల్లా ఈపూరు మండలం పనికుంట గ్రామానికి చెందిన తురుమెళ్ల వెంకట నాగాంజనేయ శర్మ వృత్తిరీత్యా ఓ దినపత్రికలో విలేఖరి. నాగాంజనేయ శర్మ భార్య అనారోగ్యంతో మంచం పట్టింది.. ఇతనికి ఇద్దరు కూతుళ్లు యామిని(10), కావ్య(7). నాగాంజనేయ శర్మ విపరీతంగా అప్పులు చేయడంతో అప్పులిచ్చిన వారి నుండి ఒత్తిడి ఎక్కువైంది.. దీంతో మంచం పట్టిన భార్యను వదిలేసి, ఇద్దరు కూతుళ్ళతో కలిసి ఆత్మహత్య చేసుకుందామని నిర్ణయించుకున్నాడు. ఇద్దరు పిల్లలను ఆసుపత్రిలో చూపించాలంటూ బైక్ పై ఎక్కించుకొని, ముప్పాళ్ల కాల్వలోకి బైక్



ను తీసుకెళ్ళాడు.. దీంతో ఊపిరాడక చిన్న కూతురు చనిపోయింది. ఈత వచ్చిన నాగాంజనేయ శర్మ మునగకపోవడంతో పెద్ద కూతురు తండ్రి కాలు పట్టుకొని "నాన్న, మమ్మల్ని చంపొద్దు.. నాన్నా.. నీ కాళ్లు పట్టుకుంటా న. ఇదంతా చూసిన పాల వాహనం డ్రైవర్ సమాచారం ఇవ్వగా, పోలీసులు నాగాంజనేయ శర్మను అదుపులోకి తీసుకొని, కాలువలో నుండి పిల్లల మృతదేహాలు బయటకి తీశారు.

# మునుగోడులో చిన్న నీటి వనరుల పటిష్టతకు ప్రణాళిక

- ప్రతి వర్షపు చినుకును ఒడిసిపట్టి చెరువులకు మళ్లించాలి
- గొలుసుకట్టు చెరువుల లింకు నాలాలను పునరుద్ధరించాలి
- వర్షపు నీటితో ప్రతి చెరువు నిండేలా చూడాలి
- ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమీక్ష



**నల్లగొండ - నీలగిరివార్త :**
మునుగోడు నియోజకవర్గంలో చిన్న నీటి వనరులను పటిష్ట పరచడానికి సమగ్రమైన కార్యాచరణ రూపొందించి పనులను మొదలుపెట్టాలని నీటిపారుదల శాఖ అధికారులతో హైదరాబాదులోని తన నివాసంలో సమీక్ష నిర్వహించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు.... ఈ భూమి మీదనే అత్యధిక ఫ్లోరైడ్ రక్కసివున్న ప్రాంతం మునుగోడు నియోజకవర్గమని ఇక్కడ కురిసే ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టి చెరువులకు మళ్ళించినట్లయితే భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం కొంత మెరుగుపడే అవకాశం ఉందని అన్నారు. నియోజకవర్గంలో ఉన్న 669 చెరువుల్లో గొలుసు కట్టు చెరువులకు నీరు వచ్చే ఫీడర్ ఛానల్ లను పటిష్టం చేయడంతో పాటు ఆయా చెర- ువులలో పేరుకుపోయిన పూడికను తీయడం, కట్టలను పటిష్టం చేయడం లాంటి పనులను విడతల వారీగా పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను కోరారు... దానికోసం డిసెంబర్ నెలలో చెరువులను పటిష్టం చేయడానికి సైట్ సర్వే పూర్తి చేసి అంచనాలు రూపొందించే పని పూర్తి చేయాలన్నారు. జనవరి మాసం నుండి జులై మాసం వరకు ఆరు నెలల్లో ఎంపిక చేసిన చెరువులను పటిష్టం చేయాలన్నారు. వర్షాకాలం రావడానికి ముందే చెరువులను పటిష్టపరిచేలా ప్రణాళికలు ఉండాలని కోరారు. భూగర్భ జలాలను పెంచడానికి చెరువులతోపాటు వాగులపై ఎన్ని చోట్ల మత్తడి( మట్టితో నిర్మించే మినీ చెక్ డ్యాం) నిర్మాణాలు చేపట్టాలి... వాగులపై ఎన్ని చోట్ల చెక్ డ్యాములు నిర్మించాలి, వెల్మకన్నే , శేషలేటి వాగు ఫీడర్ ఛానల్ పనుల పునరుద్ధరణ, గొలుసు కట్టు చెరువులతో పాటు మిగతా చెరువులలో నీటిని నింపడానికి కావలసిన వనరులను, చేపట్టాల్సిన పనులపై ఈ సమీక్ష సమావేశంలో చర్చించారు. మండలాల వారిగా కమిటీలు ఏర్పాటు చేస్తానని ఆ కమిటీల ద్వారా నీటిపారుదల అధికారులు సమన్వయం చేసుకుంటూ వర్షాకాలం వచ్చే సమయానికి ఎంపిక చేసిన చెరువులను నిర్దేశిత సమ- యంలో పూర్తిచేసేలా అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. విడతల వారీగా మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 669 చెరువులను పటిష్ట పరచాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో నల్గొండ జిల్లా నీటిపా- రుదల శాఖ చీఫ్ ఇంజనీర్ వి అజయ్ కుమార్, ఎస్ ఈ లు వెంకటేశ్వ- ర్లు, శ్రీధర్, ఈ ఈ లు మనోహర్, ఎలమందయ్య, రాములు తో పాటు ఆయా మండలాల డీఈ లు జేఈలు పాల్గొన్నారు.



# ములుగు జిల్లాలో మావోయిస్టులపై వ్యతిరేకత!

- ఆదివాసి ఐక్యవేదిక ములుగు జిల్లా పేరిట కరపత్రాల కలకలం
- అన్నదమ్ముల్ని గొడ్డలితో నరికి చంపిన ఘటనపై నిరసనగళం

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ములుగు జిల్లా ఏజెన్సీలో మావో యిస్టులకు వ్యతి రేకంగా వెలిసిన కరపత్రాలు జిల్లాలో కలకలం రేపుతుంది. ఇటీవల ములుగు జిల్లా వాజేడు మండ లం పెనుగోలు గ్రామానికి చెందిన అన్నదమ్ములను గొడ్డలి తో నరికి చంపిన మావోయిస్టు లకు వ్యతిరేకంగా ఆదివాసి ఐక్యవేదిక ములుగు జిల్లా పేరిట వాజేడు మండలం చెరుకూరు గ్రామ సమీపంలో రోడ్డుపై వెలిశాయి. ఈ కరపత్రాలను గుర్తు తెలియని వ్యక్తులు శని వారం రాత్రి విడిచి వెళ్లినట్లు తెలుస్తుంది మావోయి స్టుల స్వార్థప్రయోజనాలకోసం అమాయక పేద ప్రజలు బలైపో తున్నారని, మావోయిస్టులకు ఆదివాసుల ప్రాణాలు అంటే లెక్క లేదా?అని ప్రశ్నించారు. అమాయక ఆదివాసీ, గిరిజన, పేద ప్రజల ప్రాణాలు తీయడమే మీ ఉద్యమమా? అని ఆది వాసులను అడవికి దూరం చేయాలని చూస్తున్నారని కరపత్రాలలో పేర్కొన్నారు.

# ఇంటికో ఉద్యోగం!

మొదటిపేజీ తరువాయి..

అమ్మి రుణమాఫీ చేసిందని, అది కూడా రూ.11 వేల కోట్లే అని ఎద్దేవా చేశారు. తాము తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని అన్నారు. మహబూబ్ నగర్ ఎవరో దత్తత తీసుకోవాల్సిన అవ- సరం లేదని మన జిల్లాను మనమే అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. ఇకనుంచి ప్రతి సంవత్సరం జిల్లా అభివృద్ధికి రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని కీలక ప్రకటన చేశా- రు. కేసీఆర్, బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మి కేసుల్లో ఇరుక్కోవద్దని అన్నారు. సీఎంగా ఉన్న తానే కేసుల నుంచి తప్పించుకోలేను.మీరెంత?అని అన్నారు. లగచర్లలో 1300 ఎకరాల భూసేకరణను రచ్చ చేశారు. అమాయకులను రెచ్చగొట్టి దాడులు చేయించారు. బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మి దాడి చేసిన వారు జైలుకు పోయారు. ఆ దొంగలు ఫామ్‌హౌజ్‌లకు పోయి పార్టీలు చేసుకున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అందుకే బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మొద్దని చెప్పారు. భూసేకరణ లేకుండా అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని అడిగారు. తెలంగాణ ఆర్థిక ఇబ్బందుల్లో ఉ న్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా మని వెల్లడించారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులను కడుపులో పెట్టుకుని చూసు కుంటున్నామని అన్నారు. లగచర్లలో ఎక రాకు 20 లక్షల చొప్పున భూసేకరణ చేస్తా మని భూములు ఇచ్చిన ప్రతీ రైతు కుటుం బానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని సంచలన హామీ ఇచ్చారు. నా జిల్లాను నేను మోసం చేయను. నా ప్రజలను నేను అన్యాయం చేయబోను అని తెలిపారు.

# ఏపీకి తుపాను ఎఫెక్ట్

## పలు విమానాలు రద్దు.. శంషాబాద్‌లో నిలిచిన ఫ్లైట్లు

**రాజేంద్రనగర్- నీలగిరివార్త :**
ఆంధ్రప్రదేశ్‌లో తుపాను కారణంగా చెన్నై నుంచి హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆంధ్రప్రదేశ్లో తుఫాన్ కారణంగా పలు విమానాలు విమానాలు రద్దు చేయడం జరిగిందని ఏర్పోర్ట్ అధికారులు తెలిపారు హైదరాబాద్ మా 3 విమానాలు అదేవిధంగా హైదరాబాద్ టు తిరుపతి 7 నుంచి హైదరాబాదు 3 హైదరాబాద్ 7 అదే విధంగా డైవర్షన్ ఫ్లైట్ నెంబర్ ఏ1 429 (డిల్లి టు మద్రాస్)ప్రయాణికులు 147 మంది వాతావరణం లో మార్పుల కారణంగా నిలిపివేయడం జరిగిందన్నారు.ఫ్లైట్ నెంబర్ 6ఈ 683(బొంబాయి టు మద్రాస్) ప్రయాణికులు 200,వాతావరణం లో మార్పుల తో తూఫాన్ కారణంగా నిలిపివేశారని తెలిపారు. ముఖ్యంగా క్యాన్సిల్ అయిన విమానాల వివరాలు ఫోర్ డిపార్చర్ ఫ్లైట్స్ మద్రాస్



6ఈ 598, 6ఈ 6316, 6ఈ 6007,6ఈ 6617, తుఫాన్ కారణంగా ఆంధ్రప్రదేశ్ తమిళనాడు తెలంగాణలో పలు విమానాలు రద్దు చేయడం జరిగిందని మరికొన్ని విమానాలను దారి మళ్లించడం జరిగిందని చెన్నై నుంచి వచ్చే ఐదు విమానాలను కూడా క్యాన్సిల్ చేసినట్లు ఏర్పోర్ట్ అధికారులు తెలిపారు.

# కొలువుల కోటకు కొత్త సార్!

మొదటిపేజీ తరువాయి..

కూడా ఉన్నారు. చివరికి బుర్రా వెంకటేశం పేరును సీఎం ఎంపిక చేసి, నియామక ఫైల్‌ను గవర్నర్‌కు పంపగా ఆయన ఆమోదించారు. ఇక బుర్రా వెంకటేశం 1968 ఏప్రిల్ 10న తెలంగాణలోని జనగామ జిల్లాలో జన్మించారు. 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన రాజ్‌భవన్ సెక్రటరీ, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా పని చేశారు. ఆయన ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సర్వేల్ గురుకుల పాఠశాలలో చదువుకున్నారు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి గురుకులాల్లో చదువుకున్న విద్యార్థులు కలెక్టర్ అయ్యారంటూ బుర్రా వెంకటేశం గురించి పలు వేదికలపై ప్రస్తావించారు.

# మతి లేని మాటలు!

మొదటిపేజీ తరువాయి..


భయం పుట్టిందన్నారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుట్ర చేసి విష ఆహారం తినిపిస్తున్నారంటూ కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై మండి పడ్డారు.మీరు ఒకమాతృమూర్తి మీకు ఒక ఆడ పిల్ల ఉంది. అలాంటి మాటలు మాట్లాడవచ్చా? అని ప్రశ్నించారు. తన సొంత పిల్లలను వదిలేసి,వేలాది మంది విద్యార్థులను తన పిల్లలనుకుని సేవ చేశానని చెప్పుకొచ్చారు.



## వరంగల్‌లో కొండా సురేఖ ఎన్నో అఘాయిత్యాలు

వరంగల్‌లో కొండా సురేఖ ఎన్నో అఘాయిత్యాలు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. అప్పట్లో మిమ్మల్ని నడిరోడ్డు మీద ఉంచి కౌన్సెలింగ్ ఇచ్చిన విషయం మర్చిపోయారా? అని ప్రశ్నించారు. ఇప్పుడు వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అప్పుడు సీఐగా ఉన్నారని ఆయనను అడగండి చెబుతాడని అన్నారు. రేవ్ పార్టీల గురించి, బిర్యానీల గురించి రీల్స్ చేసే మీరు అన్నం లేని గురుకుల పా- ఠశాల గురించి ఆలోచించారా? అని కొండా సురేఖను ప్రవీణ్ కుమార్ నిలదీశారు. కొండా సురేఖ మత్తులో ఉండి మాట్లాడుతున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు.ఘోరమైన చరిత్ర ఉన్న కొండా సురేఖ తమ గురించి మాట్లాడితే సహించమంటూ ఆర్ఎస్ ప్రవీణ్ హెచ్చరించారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకే గురుకుల బాట పట్టామన్నారు. మీకు చేతకాకపోతే విద్యాశాఖను బీఆర్ఎస్‌కు అప్పగించాలన్నారు. కొండా సురేఖ స్థాయికి తాను దిగజార దలుచు కోలేదని అన్నారు. మీరు భవిష్యత్ లో తెలంగాణలో మాట్లాడవద్దని కొండా సురేఖకు సూచించారు. మీరు మాట్లాడిన మాటలు వినలేక తెలంగాణలో మహిళలు తలదించుకుంటున్నారని

# అభిమాన నేతకు ఆశీస్సులు..






**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలను శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మందమర్రి మనో వికాస్ పాఠశాలలో నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే నల్లల ఓదెలు పాల్గొన్నారు. కేకులు కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నాగపూర్ హైదరాబాద్ జాతీయ రహదారి కేంద్రంగా బండి సదా నందం యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో తహశీల్దార్ సతీష్ కుమార్, పట్టణ సిఐ శశిధర్ రెడ్డిలు పాల్గొని దుప్పట్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. చెన్నూరు కేంద్రంగా మూల రాజిరెడ్డి ఆధ్వర్యంలో కేకులు కట్ చేసి మిఠాయిలు, దుప్పట్లు పంపిణీ చేశారు. రాకం సంతోష్, మైనార్టీ నాయకులు ఇసాక్ చోటు, పాషా, సజ్జు, జావిద్ ల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.

# తెలంగాణ తల్లి విగ్రహ విధ్వంసానికి కుట్ర!

మొదటిపేజీ తరువాయి..

వ్యతిరేకించారు.అదే విధంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడానికి కూడా కాంగ్రెస్ నేతలు స్పందించాలి.రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం తన తాత జాగీర్ అన్నట్టుగా ఉంది.తెలంగాణఉద్యమ చరిత్రలో రేవంత్ ఎప్పుడూ పాల్గొనక పోవడం వల్లే ఆయనకు దీనిపై అవగాహన లేదు.రేవంత్ రెడ్డికి ఈ పాప ప్రయత్నం తప్పదని హెచ్చరించారు. చరిత్రను అపహాస్యం చేయడం నిప్పుతో ఆడినట్టే!రేవంత్ రెడ్డి ఈ చిల్లరనిర్ణయాలనువిరమించుకోవాలితెలంగాణ తల్లి విగ్రహం మార్పు వంటి ఏకపక్ష నిర్ణయాలను ప్రజలు సహించరు.తెలంగాణ మేధావులు, కాంగ్రెస్ నేతలు రేవంత్ నిర్ణయాలపై స్పష్టంగా స్పందించాలి. తెలంగాణ తల్లి రూపానికి ఏకపక్షంగా మార్పులు చేయాలని చూసే ఈ చర్యలు ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తాయి. చరిత్ర, సంస్కృతి, ఆత్మ గౌరవాన్ని కాపాడడం ప్రభుత్వాధినేతల బాధ్యత. తెలంగాణ తల్లి, బతుకమ్మ, ధూమ్ ధామ్ వంటి ప్రతీకలు ఉద్యమ ఆత్మ ప్రతిబింబాలు, వాటి పరిరక్షణకు ప్రజలందరూ మద్దతుగా నిలవాలని దాసోజు శ్రవణ్ ప్రజలను కోరారు.





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తుర్కియే దేశ రాయబారి ఫిరాట్ సునెల్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , హైదరాబాద్‌లోని తుర్కియే ఎంబసీ కాన్సులేట్ జనరల్ ఎల్మన్ ఓహన్, ఉ న్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోన్న కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలను తుర్కియే రాయబారి ఆసక్తిగా తెలుసుకున్నారు.
- నీలగిరివార్త, హైదరాబాద్.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
ఆదివారం
1-12-2024




# ప్రభుత్వం నిబంధనలో ఉల్లంఘించిన గ్లోబల్ జీనియస్ స్కూల్‌ను సీజ్ చేయాలి

## ఫిట్నెస్ లేని జీపులను,టాటా ఏసీలను నడుపుతూన్నా జీనియస్ గ్లోబల్ స్కూల్

గోనెగండ్ల నీలగిరి వార్త (30 నవంబర్)

గోనెగండ్ల మండల కేంద్రంలో ఆర్టీవో దీప్తికి,ఎంఈఓ 1 రామాంజనేయులకు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు కృష్ణ రఘునాథ్ ఖాజా ఆఫ్రిది నాగరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అనుమతి లేని టాటా ఏసీ మరియు జీపులను ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న గ్లోబల్ జీనియస్ స్కూల్ పై చర్యలు తీసుకొని వాహనాలను సీజ్ చేయాలని వారు ఆర్టీవోని కోరారు.అలాగే గోనెగండ్ల ఎంఈఓ 1 ఎంఈఓ 2 లకు సైతం వినతిపత్రం ఇవ్వడంజరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి గతంలో పెట్రోల్ బంక్ పక్కన ప్రమాదకరంగా ఉన్న సీజ్ చేసిన రూములను సైతం తరగతి గదులుగా వినియోగిస్తూ విద్యాశాఖ అధికారులను మోసం చేస్తూ మరియు స్కూల్ బిల్డింగ్ ఆవరణం 500 మంది విద్యార్థులకు మాత్రమే కెపాసిటీ ఉండగా సుమారు 750 మంది విద్యార్థులను ఉంచి వారి యొక్క ప్రాణాలతో చెలగాటం ఆడుతూ విద్యను వ్యాపారంగా మార్చి హై స్కూల్ సెక్షన్కు పర్మిషన్ లేకున్నా ఎనిమిదవ తరగతి అడ్మిషన్లు చేస్తూ విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు వేలకు వేల ఫీజులు వసూలు చేస్తూ అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యను బోధిస్తున్నారని ఈ పాఠశాలపై చర్యలు తీసుకుని యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని



# వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు కోటి దీపోత్సవం




పెద్దదోర్నాల నీలగిరి వార్త నవంబర్ 30.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, దోర్నాల్లోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానము కమిటీ ఆధ్వర్యంలో కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్తీక మాసం చివరి రోజు శనివారము దోర్నాల పట్నంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కి కుంకుమభిషేకం, లలిత సహస్రం, తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి బి.రాంప్రసాద్ శర్మ వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన ప్రాంగణంలో మహిళలు రంగురంగుల ముగ్గులు వేసి, రంగురంగుల పూలతో అలంకరించి, శివలింగం ఆకారంలో మట్టి ప్రమదలు అలంకరించి ప్రమిదలలో నువ్వుల నూనె పోసి కోటి దీపాలను మహిళలు భక్తిశ్రద్ధలతో వెలిగించారు. ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి కమిటీ గౌరవ అధ్యక్షులు, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, నెంబర్లు ప్రజలు తదితరులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# పంట పొలాలలో పెద్దపులి సమాచారం





పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 30.

ప్రకాశం జిల్లా,పెద్ద దోర్నాల మండలం,పెద్ద బొమ్మలాపురం గంది చెరువు వద్ద ఉన్న పంట పొలాలలో పెద్దపులి సంచరిస్తుందని సమాచారం. పెద్దబొమ్మలాపురం గండి చెరువు పరిసర ప్రాంత పొలాలలో తిరుగుతుందని స్థానికులు తెలపడంతో. శుక్రవారం రాత్రి పొలాలకు కాపలాగా వెళ్లిన రైతులకు పెద్దపులి కంటపడిందని చెప్పారు. ఈ మేరకు పెద్ద దోర్నాల అటవీశాఖ అధికారుల కు సమాచారం అందించారు. టైగర్ ట్రాకర్స్ సంఘటన స్థలాని కిచేరుకొని పెద్దపులి పాత ముద్రను శనివారం పరిశీలించారు. ఈ పాదముద్రలు పెద్ద పులివేనని అటవీ శాఖ సిబ్బందిఅంటున్నారు.

# సిసి రోడ్డుకు శంకుస్థాపన



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 30.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, పెద్ద దోర్నాల మేజర్ పంచాయతీలోని తిమ్మాపురం గ్రామం ట్యాంక్ బజార్లో 15 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శనివారము టిడిపి నాయకులు వల్లభనేని కాశయ్య, షేక్ మంజు, కృష్ణ,రాములు, కటికల దానం,జిలాని,కార్యకర్తలు,ప్రజలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వల్లభనేని. కాశయ్య ( లాయర్)మాట్లాడుతూ తిమ్మాపురం గ్రామంలో రోడ్లు సరిగా లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి.ఎరిక్షన్ బాబు కూటమి ప్రభుత్వంతో మాట్లాడి తిమ్మాపురం గ్రామానికి15 లక్షల రూపాయలు సిసి రోడ్డు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయించారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలల్లో నేఅభివృద్ధి కార్యక్రమాలు, గ్రామాలలో సిసి రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. ఒకటో తారీకు ముందే పించన్లు కూటమి ప్రభుత్వము పంపిణీ చేయడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర వ్యవసాయం, పోషక విలువల పై శిక్షణ కార్యక్రమం



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 30.

ప్రకాశం జిల్లా,దోర్నాల మండలం, నల్లగుంట్ల పంచాయితీ, నల్లగుంట్ల బోడు గ్రామమునందు కృషి విజ్ఞాన కేంద్రం ( కె వి కె) దర్శి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్, జి. రమేష్ సూచనలతో అవసరాలు మరియు పోషక విలువలపై, సుస్థిర వ్యవసాయంలో గిరిజన రైతులకు శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె వి కె. దర్శి నుండి వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్, టి. వెంకటేశ్వర్ రెడ్డి, డాక్టర్, టి మానస, సెంట్రల్ ఫర్ వరల్డ్ సోలిడారీ టి ( సి డబ్ల్యూ ఎస్)సంస్థ,కమ్యూనిటీ మొబలైజర్,కే. బాలరాజు, పాల్గొని మాట్లాడుతూ అపరాలలో విత్తన శుద్ధి చిరుధాన్యాల పోషక విలువలపై అవగాహన కల్పించామన్నారు. సమగ్ర చి డ, పీడల,నివారణ కొరకు జిగురు అట్టలు, ఫిర మో న్ ట్రాన్స్లు ను గిరిజన రైతులకు, అందజేశామన్నారు. రైతులతో కలిసి క్షేత్ర పరిశీలన, మరియు ప్రథమ శ్రేణి సందర్శనల లో భాగంగా కంది, మిరప, బత్తాయి, శనగ, బంతి పంటలను సందర్శించి కందిలో పూత చుట్టు పురుగు నివారణకు, మిరపలో పూత నల్లి, మజ్జిగ మచ్చ తెగులు నివారణకు సలహాలు, సూచనలు, ఇవ్వడం జరిగిందిఅన్నారు. మినుము బొబ్బర్లు పంట వేసుకునే వారికి ట్రైబల్ సబ్ ప్లాన్ ( టి ఎస్ పి ) కింద విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ ఎస్ సమస్త సిబ్బంది గిరిజన రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా టెన్నిస్ టోర్నమెంట్‌ని ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

## క్రీడల వల్ల ఆరోగ్యాంగా ఉండడం తో పాటు మానసిక ఒత్తిడి తగ్గిస్తాయి. టెన్నిస్ ఆడి సందడి చేసిన ఎమ్మెల్యే.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాకతీయులు పరిపాలించిన గడ్డపై జాతీయ స్థాయి టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు దేశ వ్యాప్తంగా వస్తున్నా క్రీడాకారులు కు ఓరుగల్లు అతిద్యం ఇవ్వడం దీనికి జిల్లా టెన్నిస్ కమిటీతో వరంగల్ క్లబ్ తీసుకొన్న చొరవ గర్వకారణమని భవిషత్తు ఇలాంటి టోర్నమెంట్‌లు ఇక్కడ జరిగే విధంగా చొరవ చూపాలని అన్నారు హనుమకొండ జిల్లా సుబేదారి లోని వరంగల్ క్లబ్ లో సీనియర్ టెన్నిస్ క్రీడాకారుడు దివంగత శ్రీనివాస్ గౌడ్ జ్ఞాపకార్థం 2లక్షల 50వేల రూపాయల బహుమతితో వరంగల్ జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా టెన్నిస్ అసోసియేషన్ నేషనల్ లెవెల్ మెన్స్ ఓపెన్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ క్లబ్ టెన్నిస్ ఆర్గనైజేషన్ తో కలిసి టెన్నిస్ ఓపెన్ టోర్నమెంట్ కు టాస్ వేసి ప్రారం భించారు. ఆల్ ఇండియా నుంచి విచ్చేసిన మెంటర్స్, క్రీడాకారులు ఉమ్మడి వరంగల్ జిల్లా విశిష్టతను కాకతీయుల నాటి కళ ఖండాలను వీక్షించి కాకతీయ చరిత్రను ఇక్కడ ఉన్న ప్రాచీన




మైన దేవాలయాలను దర్శించుకోవాలన్నారు. అనంతరం క్రీడాకారులతో కలిసి సరదాగా ఆడారు. అనంతరం వరంగల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, మాట్లాడుతూ మా అసోసియేషన్ అందరికి ఆత్మీయ స్నేహితుడు టెన్నిస్ ప్లేయర్ దివంగత శ్రీనివాస్ జ్ఞాపకార్థం జాతీయ స్థాయిలో ఈ క్రీడా పోటీలు నిర్వహించడం.సంతోషకరమని భవిష్యత్తులో కూడా వరంగల్ ఇలాంటి టోర్నమెంట్ లు నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమం లో వరంగల్ క్లబ్ సెక్రటరీ రవీందర్ రెడ్డి..జిల్లా షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రమేష్ కుమార్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి మనోహర్ రెడ్డి ఉపాధ్యక్షులు ఎల్లా మురుగన్ , రాజేశ్వరరావు, ప్రవీణ్ రెడ్డి ప్రభాకర్ రావు ప్రవీణ్ రెడ్డి , జాయింట్ సెక్రెటరీ కన్నారెడ్డి పురుషోత్తం రెడ్డి గోపాల్ రావు ఈసీ మెంబర్లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ యూనిఫారాన్ని ధరిస్తున్నందుకు మనమందరం గర్వపడాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పోలీస్ ఉద్యోగంలో చేరి ఖాకీ యూనిఫారాన్ని ధరిస్తునందుకు మనమందరం గర్వపడాలని వరంగల్ పోలీస్ కమిషనర్ నూతన పోలీస్ కానిస్టేబుళ్ళకు సూచించారు. తొమ్మిది నెలల పూర్తిచేసుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించేందుకు గాను నూతనంగా బాధ్యతలు చేపట్టిన 578 పోలీస్ కానిస్టేబుళ్ళతో వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం సమావేశమయ్యారు. ఇటీవల వివిధ పోలీస్ శిక్షణ కేంద్రాల్లో శిక్షణ పూర్తి చేసుకున్న 376 మంది సివిల్ కానిస్టేబుళ్ళు ఇందులో పురుషులు 244 మంది కాగా, 123 మంది మహిళా పోలీస్ కానిస్టేబుళ్ళు వున్నారు. అలాగే శిక్షణ పూర్తి చేసిన వారిలో ఆర్మూడు రిజర్వ్ విభాగానికి చెందిన మొత్తం 211 మందిలో 168 పరుషులు కాగా, 43 మంది మహిళ ఆర్మూడ్ రిజర్వ్ కానిస్టేబుళ్లు వున్నారు. ఈ సందర్భంగా 376 మంది సివిల్ పోలీస్ కానిస్టేబుళ్ళకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లకు కేటాయిస్తు వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసారు. ఇందులో సెంట్రల్ జోన్ పరిధిలో 145 మంది కానిస్టేబుళ్ళు, వెస్ట్‌జోన్‌కు 119 మంది, ఈస్ట్ జోన్ పరిధిలో 68 కానిస్టేబుళు ళ్ళ కాగా, మరో ఐదుగురు కానిస్టేబుళ్ళను ఇతర విభాగాలకు కేటాయించడం జరిగింది.

నూతనపోలీస్ కానిస్టేబుళ్ళను ఉద్యేశిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూక ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించే



అవకాశం కేవలం పోలీసులకు మాత్రమే సాధ్యమని, ఈ పోలీస్ ఉద్యోగం ద్వారా ప్రజలకు మంచి చేయడం ద్వారా మీపై ప్రజలకు గౌరవ మర్యాదలు పెరగడంతో పాటు, మీకు ఆత్మ సంతృప్తి కలుగుతుందని. మీరు నిర్వర్తించే విధులతో సమాజంలో భరోసా కలిగితే పోలీసులు కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయని, విధి నిర్వహణలో ఎన్నిఒతిళ్ళు వచ్చినే కంగారు పడకుండా ఓర్పు, సహనంతో విధులు నిర్వహించాలి. శాఖ పరమైన ఎలాంటి సమస్యలు వుంటే అధికారుల దృష్టికి తీసుకవస్తే వాటిని అధికారులు పరిష్కరిస్తారని పోలీస్ కమిషనర్ నూతన కానిస్టేబుళ్ళ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్, ఏ.ఓ రామకృష్ణ, ఏసిపి అనంతయ్య, ఆర్.ఐలు స్పర్జన్‌రాజ్, శ్రీనివాస్, శ్రీధర్‌తో పాటు పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

# చింతల్ ఉర్దూ మీడియం పాఠశాలలో కంప్యూటర్ గదుల నిర్మాణం చేపట్టాలి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మాత్యులు వరంగల్ తూర్పు శాసనసభ్యులు కొండా సురేఖని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ అయుబ్ గారి ఆధ్వర్యంలో చింతల్ 36 డివిజన్ కు చెందిన డివిజన్ అధ్యక్షులు సోయల్ గారు మాజీ కోఆప్షన్ సభ్యులు చాంద్ పాషా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాజమూల్ ఖాన్ ముస్లిం మత పెద్దలు అలీమ్ . అంజాద్. యూనుస్. అఫ్జల్. జావిద్ గార్లు కలసి చింతల్ లో ఉన్న ఉర్దూ మీడియం స్కూల్ కు సంబంధించి రావలసిన బిల్లును ఇప్పించి ముస్లిం పిల్లల చదువుకు తోడ్పడాలని మరియు కంప్యూటర్ గదుల నిర్మాణానికి సహకరించవలసిందిగా మంత్రి ని కోరడం జరిగినది వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత శాఖ కమిషనర్ తో మాట్లాడి లెటర్ పెట్టి త్వరలో వీటిని నిధులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు స్కూలుకు సంబంధించిన ఇంకా ఏ విధమైన అవసరాలను వాటిని త్వరతగా తిన పూర్తి చేస్తానని చెప్పి హామీ ఇచ్చారు చింతల్ పై ప్రత్యేక దృష్టిని ఉంచుతానని ముస్లిం మత పెద్దలు భరోసా కల్పించినారు ఈ సందర్భంగా ముస్లింలు మంత్రి ని శాలువాతో సన్మానించడం జరిగినది మంత్రి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

# బల్దియ కమిషనర్‌ను కలిసిన కాంట్రాక్టర్స్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షుడు కర్రు రమేష్ ప్రధాన కార్యదర్శి గొలుసుల సంపత్ కోశాధికారి పంచగిరి మాధవ శంకర్ కమిటీ సభ్యులు శనివారం బల్దియా కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కాంట్రాక్టర్స్ జనరల్ ఫండ్ మరియు పట్టణ ప్రగతి ,%జహీూ%, పెండింగ్ బిల్లుల పాస్ ఆర్డర్స్ క్లియర్ చేయాలని కమిషనర్ ను కోరగా డిసెంబర్ 15లోపు పెండింగ్ బిల్లుల పాస్ ఆర్డర్స్ క్లియర్ చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. పెండింగ్ బిల్లుల పాస్ ఆర్డర్స్ క్లియర్ చేస్తానని హామీ ఇచ్చిన కమిషనర్ కు కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన కమిటీకి కమిషనర్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి అప్పాల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు సంతోష్ నాయక్, గండికోట రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్‌ను కలిసేందుకు, తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 30.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాల మండలంలోని తదితర గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ ఒక వర్గం నాయకులు మంత్రి నారా లోకేష్ ను కలిసేందుకు సుమారు 25 వాహనాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శనివారం ఉదయం దోర్నాల లోని మాజీ ముఖ్యమంత్రి తారక రామారావు విగ్రహం నుండి అమరావతికి వెళ్లారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని పెద్ద దోర్నాల మండల సమస్యలను వివరించేందుకు వెళ్లారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, గూడూరి ఎరిక్షన్ బాబు కు వ్యతిరేకవర్గం, తెలుగుదేశం పార్టీనాయకులు, ( అసమ్మతి వర్గం ) మంత్రి నారా లోకేష్‌కు సమస్యలను గురించి, తెలిపేందుకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు అంబటి. వీరారెడ్డి, ఎస్సీ సెల్నాయకులు, జెడి. లక్ష్మయ్య, మరి తెలుగుదేశం పార్టీ, కార్యకర్తలు, అభిమానులు వాహనాలలో వెళ్లారు.



## మా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం మహబూబ్ నగర్ కు మెదక్ నుండి తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 30:

మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నుండి మెదక్ మండలం,పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మహబూబ్ నగర్ లో జరిగే రైతు పండుగ సందర్భంగా అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. మా ప్రజా ప్రభుత్వం లో రైతులు ఎంతో సంతోషంగా వున్నారని రుణమాఫీ ద్వారా రైతులు రైతు పండుగ చేసుకు న్నట్టున్నారని నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. రెండవ సారి రైతు రుణమాఫీ లో 22,22,067, రైతులకు18 వేల కోట్ల రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన మెదక్ మండల%శీ%,పట్టణ నాయకులు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో రుణమాఫీ పై ఇచ్చిన మాటకు కట్టుబడి వుండి రెండు సార్లు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి చరిత్ర సృష్టించారని సంతోషం వ్యక్తం చేశారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వ ములో లక్ష రూపాయలు మాత్రమే రుణమాఫీ చేస్తే మా ప్రభుత్వం రెండు సార్లు ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధి కోసం పరిశ్రమలు సన్నలకు 500ల బోనస్ ఇది రైతుల మీదవున్న ప్రేమని అన్నారు. ఆరు గ్యారెంటీల పథకాలు ప్రజలకు అందేలా అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు. కుల గుణన ద్వారా ఉపాధి అవకాశాలు స్వయం ఉపాధి కల్పన పొందవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షుడు పబ్బత్తి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హఫీజొద్దిన్ మోల్ సాబ్,కాంగ్రెస్ నాయకులు చౌదరి శ్రీనివాస్ రావు,కాంగ్రెస్ పార్టీ మెదక్ మండల అధ్యక్షుడు పేరూరు శంకర్,ర్యాలమడగు మాజీ సర్పంచ్ బోయిని ఆంజనేయులు,ఏర్పుల విజయ్,బాబు,పాతూర్ సిద్దయ్య,మొండి పద్మారావు, పోశయ్య,నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.

## పురపాలక కమిషనర్‌ను సన్మానించిన 29వ వార్డు కౌన్సిలర్ బొద్దుల రుక్మిణీ కృష్ణ



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 30:

మెదక్ పట్టణములోని 29 వ వార్డు అభివృద్ధిపై మున్సిపల్ కమిషనర్ దృష్టి సారించాలని 29 వ వార్డు కౌన్సిలర్ బొద్దుల రుక్మిణీ కృష్ణ కమిషనర్ కు తెలిపారు.అలాగే శనివారం రోజున మెదక్ పురపాలక శాఖ కార్యాలయంలో కౌన్సిలర్ దంపతులు బొద్దుల రుక్మిణి కృష్ణ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.అనంతరం వార్డు అభివృద్ధిపై కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. కూరగాయల మార్కెట్ లో వ్యాపారస్తుల దగ్గర కొందరు వ్యక్తులు మాములు వసూలు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మార్కెట్ లో మిగిలిన కూరగాయలను చెత్త బండ్లపై తీసుకపోవాలని చెప్పారు. కూరగాయలు కుల్లి పోయి మురికి కాలువల వేస్తున్నారని మున్సిపల్ సిబ్బంది ద్వారా చెత్తను తొలగి%శీ%చాలని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో రైతు బజార్ నిర్మాణం కోసం 70 లక్షలు మంజూరు ఇవ్వగా ఇప్పటి వరకు అసంపూర్తిగా మార్కెట్ యార్డ్ ఆగిపోయిందని అన్నారు. చిరు వ్యాపారులకు మార్కెట్ లో సరియైన స్థలం లేక ఇబ్బందులకు గురవు తున్నారని చెప్పారు. కమిషనర్ ప్రతి రోజు వార్డులలో పర్యవేక్షణ చెయ్యడం మంచి పరిణామంని కాంగ్రెస్ పార్టీ నాయకులు బొద్దుల కృష్ణ అన్నారు. ఇప్పటి నుంచి ప్రతి సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాతున్నాని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బొద్దుల కృష్ణ తోపాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్లో తుఫాను కారణంగా పలు విమానాలు రద్దు

### శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో విమానాలు నిలిపివేసిన అధికారులు



రాజేంద్రనగర్, నవంబర్ 30, (నీలగిరి వార్త)

ఆంధ్రప్రదేశ్లో తుఫాను కారణంగా చెన్నై నుంచి హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆంధ్రప్రదేశ్లో తుఫాన్ కారణంగా పలు విమానాలు విమానాలు రద్దు చేయడం జరిగిందని ఏర్పోర్ట్ అధికారులు తెలిపారు హైదరాబాద్ మా 3 విమానాలు అదేవిధంగా హైదరాబాద్ టు తిరుపతి 7 నుంచి హైదరాబాదు 3 హైదరాబాద్ 7 అదే విధంగా డైవర్షన్ ఫ్లైట్ నెంబర్ ఏ1 429 (డిల్లి టు మద్రాస్)ప్రయాణికులు 147 మంది వాతావరణం లో మార్పుల కారణంగా నిలిపివేయడం జరిగిందన్నారు.ఫ్లైట్ నెంబర్ 6ఈ 683(బొంబాయి టు మద్రాస్) ప్రయాణికులు 200,వాతావరణం లో మార్పుల తో తూఫాన్ కారణంగా నిలిపివేశారని తెలిపారు. ముఖ్యంగా క్యాన్సిల్ అయిన విమానాల వివరాలు ఫోర్ డిపార్చర్ ఫ్లైట్స్ మద్రాస్ 6ఈ 598, 6ఈ 6316, 6ఈ 6007,6ఈ 6617, తుఫాన్ కారణంగా ఆంధ్రప్రదేశ్ తమిళనాడు తెలంగాణలో పలు విమానాలు రద్దు చేయడం జరిగిందని మరికొన్ని విమానాలను దారి మళ్లించడం జరిగిందని చెన్నై నుంచి వచ్చే ఐదు విమానాలను కూడా క్యాన్సిల్ చేసినట్లు ఏర్పోర్ట్ అధికారులు తెలిపారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల)ను భద్రపరిచిన గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఇంచార్జి ఆదనవు కలెక్టర్ విజయలక్ష్మి తో కలసి శనివారం తనిఖీ చేశారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు.ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాములను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రికార్డుల నిర్వహణ, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉండాలన్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ పట్టణ పురపాలక సర్వసభ్య సమావేశంలో రగడ





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 30:

మెదక్ పట్టణంలోని పురపాలక సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్ర పాల్ మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఈ సమావేశంలో రసభస జరిగిందని మెదక్ పట్టణ అభివృద్ధిపై ఇలాంటి పరిస్థితులు మరోసారి జరగకుండా అధికారులు చూడాలని ఆయన అన్నారు.5వ వార్డ్ కౌన్సిలర్ మామిళ్ళ మాట్లాడుతూ స్మశాన వాటిక కట్టడం కోసం గత ప్రభుత్వ హయాంలో డబ్బులు మంజూరు అయితే ఇప్పటివరకు స్మశాన వాటిక నిర్మాణం కోసం డబ్బులు రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే 24 వ వార్డు కౌన్సిలర్ మేఘమాల రామ్ చరణ్ మాట్లాడుతూ కూరగాయల మార్కెట్ వెళ్లే రహదారిపై తోపుడు బండ్లు పెడుతూ మార్కెట్ కు వెళ్లడానికి రహదారి లేకుండా నిర్వీర్యం అయిపోయిందని ఆమె స్పష్టం చేశారు.అలాగే ఈ విషయంపై 25 వ వార్డు కౌన్సిలర్ అకిరెడ్డి కృష్ణారెడ్డి, కూడా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఎన్నిసార్లు మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ కమిషనర్‌కి మున్సిపల్ పరిధిలోని అత్యధిక వార్డుల్లో ఎన్నో ఇబ్బందులు ఉన్నాయని ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోకపోవడం చాలా విడ్డూరకరమని మున్సిపల్ కౌన్సిలర్ సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి సమావేశంలో అధికారులు సిబ్బందిపై సమావేశం నిర్వహించడం సమయం వృథా అవుతుందని కౌన్సిలర్లు మండిపడ్డారు. జనన,మరణాల సర్టిఫికేట్ కోసం వారం 10 రోజులు ఆగాలి.చెత్త బండ్ల కోసం శానిటేషన్,వాటర్ ట్యాంక్ కోసం చైర్మన్ కు విన్న వించుకోవాలని అంటూ కౌన్సిలర్లు చైర్మన్ వైస్ ఛైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. శనివారం రోజున మెదక్ పురపాలక సంఘం కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశనికి చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ అధ్యక్షతన నిర్వహించారు. కౌన్సిలర్లు సమస్యలపై సభ దృష్టికి తీసుకువచ్చారు. కో అప్షన్ కౌన్సిలర్ మాట్లాడుతూ పట్టణ ములోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రతి రోజు ఉదయం,సాయంత్రం వాకర్స్ వాకింగ్ వస్తున్నారని కళాశాల ఆవరణలో కరెంట్ లేక ఇబ్బందులు గురి అవుతున్నారాని డీఈకి పలుమార్లు చెప్పిన పట్టిచ్చుకోలేదని ప్రజా ప్రతినిధులుగా ఎందుకు వున్నట్లు అధికారుల పని తీరుపై కౌన్సిల్ కు చెడ్డపేరు వస్తుందని మండిపడ్డారు. ఈ విషయంపై చైర్మన్ త్వరలోనే సమస్యపై పరిష్కారం చెయ్యాలని కమిషనర్ కు తెలిపారు.

## చనుగోముల్ జడ్పిహెచ్ఎస్ స్కూల్ విద్యార్థుల ఘనత

### వి.అక్షర, సాబేర బేగం ను అభినందించిన ఉపాధ్యాయులు





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శుక్రవారం పుదూర్ మండలంలో నిర్వహించిన గణిత టాలెంట్ టెస్టులో జడ్.పి.హెచ్.ఎస్ చంగోముల్ పాఠశాల విద్యార్థులు వి. అక్షర ప్రథమ స్థానం, సారా బేగం ద్వితీయ స్థానంలో నిలిచి తమ ప్రతిభను చాటి మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎదగాలన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మాట్లాడుతూ మా స్కూల్ విద్యార్థులు మండలంలో సంపాదించిన ఘనత జిల్లాల కూడా సంపాదించాలని అన్నారు. మంచి ప్రతిభను సాధించినందుకు మాకు ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా ముందు ముందు మా స్కూల్ నుండి ఎంతోమంది విద్యార్థులు ఇలాంటి పోటీ పరీక్షలలో పాల్గొని స్కూల్ కు మంచి పేరు తీసుకురావాలని వారు పేర్కొన్నారు అదేవిధంగా విద్యార్థులు తల్లిదండ్రులు కన్న కలలు నిజం చేసే విధంగా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకొని మంచి ఉద్యోగాలు సంపాదించుకొని సంతోషంగా ఉండాలని స్కూల్ యాజమాన్యం కార్యక్రమంలో.ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విజయరాఘవపురం గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం

### పౌరహక్కులను కాపాడడం ప్రతి ఒక్కరిబాధ్యత: ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్"

### "పౌరహక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు: ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి"



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 30

మునగాల: మండలపరిధిలోని విజయరాఘవపురం గ్రామంలో పౌరహక్కులదినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు, పౌర హక్కులను కాపాడడం ప్రతి ఒక్కరు బాధ్యతని వాటికి భంగం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి అన్నారు, పౌర హక్కులదినోత్సవాన్ని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, కలిసి మండల పరిధిలోని,విజయరాఘవపురం గ్రామంలో, శనివారం నిర్వహించారు,ఈసందర్భంగా ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మాట్లాడుతూ,రాజ్యాంగం పౌరులకు కొన్ని హక్కులను ప్రసాదించిందని వాటిని ప్రతి ఒక్క పౌరుడు అనుభవించాలని హక్కులకు ఎవరైనా భంగం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని వారుఈసందర్భంగా హెచ్చరించారు, ఈసందర్భంగా గ్రామంలో ప్రజలకు పౌరహక్కుల పై అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో, ఎం.పీ.ఓ.దార శ్రీను,సీనియర్ అసిస్టెంట్ స్వప్న, నాగేందర్, పంచాయతీకార్యదర్శి జొన్నలగడ్డ సుధాకర్, ఏ.ఈ. వికాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకర పిచ్చయ్య, ఎమ్మార్పీఎస్ %ఢ% ఎం.ఎస్.పి.జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్యమాదిగ, గోదేశి నాగేశ్వర రావు,మాజీవార్డు మెంబర్ రేబల్లె సైదులు, ఏఎన్ఎం నర్సమ్మ, ఆశావర్కర్ నాగమణి, అంగన్వాడి టీచర్ పద్మ, గ్రామపంచాయతీ సిబ్బంది రాజేష్, బాణారుషి ,గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ జడ్జిగా ఎన్నికైన నూతన గంటి తేజస్వినికి ఘన సన్మానం



నీలగిరి వార్త, కొండమల్లెపల్లి:

కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన నూతనగంటి ఈశ్వర్- మంగా దంపతుల కూతురు నూతనగంటి తేజస్విని రెండు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ లో వెలువడిన ఏపీ జూనియర్ సివిల్ జడ్జ్ గా సెలెక్ట్ అయింది. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి మండల బీసీ సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో బీసీ సంఘం నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు బీసీ నాయకులు మాట్లాడుతూ పిల్లల ఇష్టప్రకారమే వారిని చదువుకొనివ్వాలని అన్నారు. మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన తేజస్విని ఇటు తల్లిదండ్రులకు, బీసీ సమాజానికి గొప్ప పేరు తెచ్చిందని పొగిడారు. మునుముందు ఇంకా ఉన్నతమైన పదవులు అధిరోహించాలని సూచించారు. తేజస్విని తల్లిదండ్రులు నూతన గంటి ఈశ్వర్ మంగా దంపతులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించి అభినందించారు. తమ పిల్లలు ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే తల్లిదండ్రులకు గర్వంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా తేజస్విని మాట్లాడుతూ లక్ష్యం ఏర్పరచుకొని తల్లిదండ్రులు, గురువుల సూచన మేరకు లక్ష్యంతో చదివితే ఉన్నతమైన ఉద్యోగాలు సాధించవచ్చునని అన్నారు . నా తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లనే సాధించానని ఆమె సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, పెద్దిశెట్టి సుధాకర్, ఏరుకొండ రాము, నూతన గంటి రఘు, చనగోని శివ గౌడ్, బొడ్డుపల్లి శంకర్, వింజమూరి చంద్రమౌళి, బొడిగె రమేష్, కొల్లేటి భాస్కరాచారి, అబ్దుల్ కలాం, తోటపల్లి చంద్రకళ, శ్రీను, కోట్ల జగదీష్, గోపాలాచారి, జట్టమోని యాదయ్య, బొడిగ శంకర్, బూడిద వెంకటయ్య, ఏరుకొండ సైదులు, కిరణ్, ధనమ్మ, శ్రీనివాస చారి, భూతరాజు దాసు, భరత్ ,అనిల్ , గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గ్రేటర్ వరంగల్ 59డివిజన్ కనకదుర్గ కాలనీలో సుమారు 75లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కనకదుర్గ కాలనీలో ఎక్కువగా సీనియర్ సిటిజన్స్ ఉన్నారని వారికీ ఉపయోగపడే విధంగా పార్క్ అభివృద్ధి చేయాలని అందులో భాగంగానే 2నెలల క్రితమే కమిషనర్‌తో కలిసి పార్క్ రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించినట్లు తెలిపారు. అందులో భాగంగానే నేడు 74.95లక్షల రూపాయలతో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మెదక్ నియోజకవర్గంలో డాక్టర్ మోహన్ నాయక్ పర్యటన

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 30:



మెదక్ నియోజకవర్గంలో ఆదివారం నాడు డాక్టర్ మోహన్ నాయక్ రామయంపేటకు 11.30 నిమిషాలకు విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు. అలాగే రామయంపేట నుండి 12.45 నిమిషాలకు లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన దండుగుల పెద్ద రమేష్ ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. వారి కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం అందజేస్తారు. అనంతరం లక్ష్మాపూర్ నుండి12. 20 నిమిషాలకు కోనాపూర్ చిన్న తాండాకు చెందిన భూక్య,పెంట్యా వారం రోజుల క్రితం మరణించడం జరిగింది. వారి కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం అందజేస్తారు.కోనాపూర్ నుండి 12. 50 నిమిషాలకు నిజాంపేట మండలం కల్వకుంట,వెంకటాపూర్ గ్రామానికి చెందిన బోజు భూదయ్య మరణించడం జరిగింది.వారి కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం అందజేస్తారు.

## హైదరాబాద్లో జరిగే మాల మహానాడు సింహ గర్జనను విజయవంతం చేయండి

### జిల్లా అధ్యక్షులు బేగరీ వెంకటేష్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో డిసెంబర్ ఒకటిన జరిగే మలాల సింహగర్జన సభను విజయవంతం చేయాలని వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు చౌడాపూర్ వెంకటేష్ గారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో భాగంగా వికారాబాద్ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్కేపల్లి శ్రీనివాస్, కోశాధికారి కడిచర్ల రత్నం, జిల్లా అధికార ప్రతినిధి పరిగి రాములు, జిల్లా సలహాదారులు వసంత్ కుమార్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ ఎల్ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం వివేక్ వెంకటస్వామి పుట్టినరోజును ఘనంగా జరుపుకున్న మాల మహానాడు జిల్లా కమిటీ సభ్యులు



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

చెన్నూరు గౌరవ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి గారి పుట్టినరోజు సందర్భంగా వికారాబాద్ మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలో గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు సరఫరా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు చౌడపూర్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎన్కేపల్లి శ్రీనివాస్, కోశాధికారి కడిచర్ల రత్నం, జిల్లా అధికార ప్రతినిధి పరిగి రాములు, జిల్లా సలహాదారులు వసంత్ కుమార్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ ఎల్ శ్రీనివాస్, మరియు అనంతరాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులకు ఐడెంటి కార్డులు పంపిణీ




దేవరకొండ నీలగిరి వార్త

సమాజంలోని మానవాళి సమస్యల పరిష్కారం కోసం ఎన్ హెచ్ ఆర్ సి నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా అన్నారు కొండమల్లేపల్లి కార్యాలయంలో శనివారం ఎన్ హెచ్ ఆర్ సిజాతీయ మానవ హక్కుల సమితి ( ఎన్ హెచ్ ఆర్ సి) నూతన సభ్యత్వ ఐడెంటి కార్డులను పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 65కు పైగా సభ్యత్వాలు కలిగిన ఎన్హెచ్ఆర్సి అని నిరంతరం ప్రజల యొక్క హక్కులను కాపాడడం కోసం ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో ప్రజల సౌకర్యార్థం నికార్సైన ఎన్హెచ్ఎస్సి కార్యకర్తలను తయారు చేయడం కోసం పనిచేస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 10న ఆవిర్భావ దినోత్సవం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బండి నరేష్ ,ముసిని అంజన్, అల్తాఫ్ ,శ్రీనివాస్, ఫహీం, ప్రసాద్, యాదగిరి, రామకృష్ణ, జనార్దన్, కోటేశ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ లను అందచేసిన హెూప్ ఫౌండేషన్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



చందానగర్ ( గంగారాం) ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు హెూప్ ఫౌండేషన్ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ యూనిఫామ్ ల తో పాటు బెల్టులను అందచేయడం జరిగింది. శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమ లో పాల్గొన్న కొండ విజయ్ విద్యార్థులకు యూనిఫామ్ లు, బెల్టులు అందచేసిన అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో విద్యను అభ్యసించాలని కోరారు. ఈ కార్యక్రమ లో పాఠశాల ఉపాధ్యాయులు సుభాష్, విజయలక్ష్మి, ప్రీతి, కృష్ణ వేణి, సంజీవ్ కుమార్, భీమన్న, నరహరి, వాణి, మారం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## లా అండ్ హెూం సెక్రటరీలను కలసిన టీపీసీసీ లీగల్ సెల్ రంగా రెడ్డి జిల్లా న్యాయవాదులు



హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్30):
టీపీసీసీ లీగల్ సెల్ రంగా రెడ్డి జిల్లా చైర్మన్, హయత్ నగర్ కోర్ట్ అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో టీపీసీసీ లీగల్ సెల్ రంగా రెడ్డి జిల్లా న్యాయవాదులు తెలంగాణ సచివాలయం లో లా అండ్ హెూం సెక్రటరీ లను శనివారం కలసి రంగా రెడ్డి జిల్లా కోర్టు లో పబ్లిక్ ప్రాసెక్యూటర్, స్టాండింగ్ కౌన్సిల్ పోస్ట్ లను త్వరగా కాల్ ఫర్ చేయాలనీ కోరారు వారు సానుకూలంగా స్పందించి త్వరలో భర్తీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ లు ఈసారపు సైదులు గౌడ్, నందుటి సంతోష్ కుమార్, సుధారాణి, వెంకట్రాములు, ఉమాదేవి, రఘునందన్, శ్రీనివాస్ యాదవ్, గొరిగే పవన్ కుమార్, నాగిరెడ్డి, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## "భారతీయ పారిశ్రామిక దిగ్గజం"



శేరిలింగంపల్లి నీలగిరి వార్త
కీర్తిశేషులు " రతన్ టాటా" ని పురస్కరించుకుని "రతన్ టాటా మెమోరియల్ అవార్డ్స్" పేరుతో "విద్య , వైద్య , సామాజిక , వాణిజ్య , పాత్రికేయ , సినీ మరియు సేవా రంగాలలో తమ సేవలందిస్తున్న సేవా తత్పరులను సత్కరించుకొని "రతన్ టాటా స్మారక పురస్కారాలలో భాగంగా బాలానగర్ ఎం ఎస్ ఈ ఎం ఆడిటోరియంలో ఈఫిల్ లైఫ్ ఆర్ట్ క్రాఫ్ట్స్%ఃః% కల్చరల్ సొసైటీ మరియు మూన్ లైట్ ఈవెంట్స్ అండ్ ప్లానర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో... నాకు ("పాత్రికేయ) మా భార్యకు ( సేవ) రంగాలలో మా సేవలను గుర్తించి శాలువాతో సత్కరించి మాకు రతన్ టాటా మెమోరియల్ అవార్డు మెమొంటో లను వారు అందించడం మేము తీసుకోవడం మాకు ఎంతో గర్వంగా ఉంది..

## సిపిఐ నాయకులు బాల మల్లేష్ మృతి పార్టీకి తీరని లోటు

### సంతాపం ప్రకటించినసిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్



రాజేంద్రనగర్, నవంబర్ 30,
భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ బాల మల్లేష్ అకాల మరణం వార్త చాలా దిగ్భ్రాంతికి గురిచేసింది అని సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు తెలిపారు. నిరంతరం పేదల పేదల అభ్యున్నతి కోసం పోరాటాలు నిర్వహించినటువంటి నాయకుడు బాల మల్లేష్ అని అన్నారు . ఆయన మృతి పార్టీ తీరని లోటు అన్నారు.ఎంఐ సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు జె ఆనంద్ గౌడ్ రాజేంద్ర నగర్ మండల సహాయ కార్యదర్శి జె విజయానందం గౌడ్ జె సదానందం గౌడ్ తదితరులు ఆయన సేవలను కొనియాడారు.

## సీఆర్ మూవీ టీమ్‌కు రవీందర్ యాదవ్ అభినందనలు

**హీరో రాకేష్ కు ప్రత్యేకంగా సన్మానం**

**సినిమా చూసిన వాళ్లంతా కేసీఆర్ పాలనను గుర్తు చేసుకున్నారు**

**రాకేష్ చాలా కష్టపడి పైకి వచ్చారు**

**ఎంతో మంది నటులకు రాకేష్ సినిమా స్ఫూర్తిగా నిలుస్తుంది**

**రేవంత్ పాలనను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు**

**ఎన్నికలు ఎప్పుడు జరిగినా భారాసదే అధికారం**

**బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



తెలంగాణ నేటివిటీ ఉట్టిపడేలా కేసీఆర్ సినిమాను తెరపైకి తీసుకు వచ్చిన జబర్దస్త్ కమెడియన్, హీరో రాకేష్ ను భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ప్రత్యేకంగా సన్మానించారు. సినిమా చూస్తున్నంత సేపు రాకేష్ అతని టీమ్ పడిన కష్టం మనకు కనిపిస్తుందన్నారు. కేసీఆర్ పాలనను సినిమాలో చూపించిన తీరు అద్భుతమని కొనియాడారు. మన ఇంట్లో పిల్లోడు లేదా మన ఊరిలో ఉండే ఓ కుర్రోడి కథలా అనిపిస్తుందని చెప్పారు. థియేటర్స్ లో సినిమా చూసిన ప్రతి ఒక్కరూ రాకేష్ సినిమాలో చూపించిన కేసీఆర్ పాలనను గుర్తు చేసుకున్నారన్నారు. అలాగే చిత్ర యూనిట్ పై ప్రశంసలు కురిపించారు. జబర్దస్త్ ద్వారా పాపులర్ అయినా రాకేష్.. రీసెంట్ గా కేసీఆర్ ( కేశవా చంద్ర రామావత్) అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. చిన్న చిన్న స్టేజ్ షోల దగ్గర నుంచి ఇప్పుడు ఓ సినిమాకు నిర్మాతగా నటుడిగా మారి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచాడని రవీందర్ యాదవ్ కొనియాడారు. తెలంగాణలో మళ్లీ భారాస అధికారంలోకి వస్తుందని ధీమాను వ్యక్తం చేశారు. రేవంత్ పాలనను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని వెల్లడించారు. ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా పేదల జీవితాలను బుగ్గిపాలు చేసే నిర్ణయాలతో రోడ్డుమీద పడేసేలా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, సీఎం అవుతారని రవీందర్ యాదవ్ అన్నారు.

## కాన్ఫరింగ్ గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్న మంచర్ల నరేందర్

రాజేంద్ర నగర్,నవంబర్ 30,(నీల గిరి వార్త న్యూస్)
ఆసియా అంతర్జాతీయ సంస్కృతిక పరిశోధన విశ్వవిద్యాలయం చే రాజకీయ సామాజిక సేవలో నిత్యం విచ్చేసినందుకుగాను హాస్య ఇంటర్నేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో ఖాన్ ఫేవరింగ్ గౌరవ డాక్టరేట్ అవార్డును శంషాబాద్ ప్రాంతానికి చెందిన మాచర్ల నరేందర్‌కు శనివారం చెన్నైలోని జరిగిన విశ్వవిద్యాలయ కార్యక్రమంలో నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వారు మాట్లాడుతూఅంతర్జాతీయ అసిరెడిటేషన్ సంస్థ ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ యూనిట్ ఓ ఆర్ యు జి ఎఫ్ టి రికగ్నైడ్.ఎన్ ఐ టి ఐ ఆయోగ్ ప్రభుత్వ పరిధిలో. భారతదేశం బి4 22/2 జెడ్023 9001:2015 క్వాటిటీ మేనేజ్ మెంట్ సిస్టమ్స్‌లో రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం శంషాబాద్ పురపాలక ప్రాంతానికి చెందిన మంచర్ల నరేందర్ కాన్ఫరింగ్ లెటర్ - గౌరవ డాక్టరేట్ అవార్డు అందు కున్నారు.ఎల్ టి యు ఆర్అవార్డ్ ఆఫ్ హానర్స్ ప్రొఫైల్ ద్వారా



ఆసియా ఇంటర్‌మేషనల్ కల్చర్ అకాడమీ నిర్వహణ ద్వారా ఆమోదించబడింది అని ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూని వర్సిటీ ద్వారా అవార్డు ను అందజేయడం జరిగింది అన్నారు. సామాజిక సేవలకు గాను గౌరవ డాక్టరేట్ అవార్డుతో సత్కరించడం జరిగిందనీ తెలిపారు.



అవార్డు రావడం సంతోషంగా ఉంది :మంచర్ల నరేందర్
ఆసియా అంతర్జాతీయ సాం స్కృతిక పరిశోధన విశ్వవి ద్యాలయంచే కాన్ ఫెవరింగ్ గౌరవ డాక్టరేట్ అందుకోవడం చాలా సంతోషంగా ఉందని నరేందర్అన్నారు.ఆసియా విశ్వ విద్యాలయం నా సేవలను గుర్తించి నాకు ఈ అవార్డు ఇవ్వడం ఎంతో గర్వకారణం గఉందన్నారు.ఈ అవార్డు కు ఎంపిక చేసిన యుని వర్సిటీకి అదే విధంగా నాకు అందజేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరు నా ధన్యవాదాలు తెలుపుతున్నాను నరేందర్ తెలిపారు.

## శ్రీ చైతన్య లెక్చరర్స్క.మానవత్వమే కరువైంది. ఏఐఎస్ఎఫ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మదినగూడ లో ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ... కెమిస్ట్రీ చెప్పే.. ఫ్యాకల్టీ హరీష్ స్టూడెంట్స్ తో మిస్ బిహేవ్ చేస్తూ అమ్మాయిలతో డబల్ మీనింగ్ మాటలు మాట్లాడుతాడని అమ్మాయిలు తెలిపారని శేరిలింగంపల్లి ఏ ఐ ఎస్ ఎఫ్ నియోజక వర్గ కార్యదర్శి టి నితీస్ తెలిపారు ఫస్ట్ బెంచ్ లో కూర్చోబెట్టుకొని కొడుతూ కింది నుంచి మినీ పైన వరకు అసభ్యంగా చూస్తాడని పెన్ను కింద పడితే బాల బాడీ పార్ట్స్ చూస్తూ, స్టూడెంట్స్ విండోస్ కర్టెన్స్ క్లోజ్ చేస్తుంటే మీకు చీకటి అంటే ఇష్టమా చీకట్లో మీరేం చేస్తారు అని అమ్మాయిలని అడుగుతాడని తెలిపారు. ఏమన్నా అంటే ప్రాక్టికల్ మార్క్స్ అని అమ్మాయిలను బెదిరిస్తాడు. అమ్మాయిలతో ఇంస్టాగ్రామ్ లో చాట్ చేస్తూ మీకు నా మీద ఏమైనా ఫీలింగ్స్ వస్తాయా నామీద అని అడుగుతాడు ఏమన్నా అంటే నీమీద ల్యాబ్ ఫ్లాష్ లో ఆసిడ్ పో సేస్తా అని బెదిరిస్తాడని అమ్మాయిలు తెలిపారని తెలిపారు అమ్మాయిలని ఎక్కడ పడితే అక్కడ కొడతాడని అసభ్యకరంగా మాటలు మాట్లాడతాడు



స్టూడెంట్స్ ఎన్నిసార్లు కంప్లైంట్ చేసినా మేనేజ్మెంట్ హరీష్ మీద ఎలాంటి యాక్షన్ తీసుకోలేదని అమ్మాయి లు తెలిపారు. పేరెంట్స్ తో కలిసి మియాపూర్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయడం జరిగింది. అతని సస్పెండ్ చేయాలి. ఇంకా ఎవరికి ఇలాంటి అన్యాయం జరగకూడదని ఏఐఎస్ఎఫ్ కోరుతుంది ఏఐఎస్ఎఫ్ శేర్లింగంపల్లి నియోజకవర్గప్రెసిడెంట్ టి.నితీష్ కార్యదర్శి.%ఇ% ధర్మ తేజ. టి గణేష్ సహాయ సెక్రెటరీ. చింటూ. కిరణ్ సంతు.తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతిని కలిసిన చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ భీమ్ భరత్ వీరితో పాటు దామర్లపల్లీ మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య , నరేండ్ల గూడ కుమ్మరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.....

## పెద్దముల్ ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ

### వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ సూచించారు. శుక్రవారం పెద్దెముల్ ఎంపీడీవో కార్యాలయంను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి డేటా ఎంట్రీ ప్రక్రియను తనిఖీ గావించారు. డేటా ఎంట్రీలో కుటుంబ వివరాల్లో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ఆపరేటర్లకు సూచించారు.

ఈ సందర్భంగా జనగాం మండల ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్న విషయం అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించి ఉపాధ్యాయుల గైర్హాజరుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గిర్మాపూర్, జనగాం లలో చేపట్టిన రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. అదనపు కలెక్టర్‌తో పాటు ఎంపీడీవో జర్నప్ప పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీని వేగవంతంగా చేపట్టాలని పేర్కొన్న జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
శుక్రవారం తాండూర్ ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి డేటా ఎంట్రీ ప్రక్రియను తనిఖీ గావించారు. డేటా ఎంట్రీలో కుటుంబ వివరాల్లో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ఆపరేటర్లకు సూచించారు. ఈ సందర్భంగా తాండూర్ లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులు అదేవిధంగా పనులను ఆయన పరిశీలించారు. అదనపు కలెక్టర్ తో పాటు ఎంపీడీవో విశ్వ ప్రసాద్, మున్సిపల్ చైర్పర్సన్ స్వప్న పరిమళ్, కమిషనర్ విక్రమ్ సింహ, ఆర్ అండ్ బి ఏఈ శ్రవణ్ పాల్గొన్నారు.



## అగ్నికి ఆహుతైన పత్తి వాహనం...!

### ప్రభుత్వపరంగా రైతులు ఆదుకోవాలి





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
పత్తితోపాటు వాహనం అగ్నికి ఆహుతైన్న సంఘటన వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం ఎల్లకొండ గ్రామంలో చోటుచేసుకుంది.బాధితులు నవాబ్ పేట ఎస్సై కె.అరుణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం ఎల్లకొండ గ్రామంలో చెవుల రాఘవేందర్ రెడ్డి ఎం.నివేదిత భర్త సత్యనారాయణ రెడ్డి దెగ్గర ఒక ఎకరం పొలాని కౌలుకి తీసుకోని వ్యవసాయం చేస్తున్నారు.శుక్రవారం మధ్యాహ్న సమయంలో బ్రతుకుదేరువు కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కర్నూలు జిల్లా,ఆలూరు మండలం, అలికేరి గ్రామానికి చెందిన దల్వాయి నాగేంద్ర మరి కొంతమంది నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామంలో చెవుల రాఘవేంద్రర్ రెడ్డి కౌలు పొలంలో పత్తి తీస్తుండగా ఎపి39వి 6415 గల అశోక్ లీ లాండ్ వాహనంతో పాటు వాహనంలో ఉన్న పత్తితో పాటు వాహనం అగ్నికి ఆహుతై పోవడం జరిగిందని తెలిపారు.ఇట్టి ఘటనపై రాఘవేంద్రర్ రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు.

# గ్రామాలకు చెరువులే ప్రాణాదారం....

**మునుగోడు నియోజకవర్గంలో చిన్న నీటి వనరులను పటిష్టం చేయడానికి సమగ్ర ప్రణాళిక**

**వర్షపు నీటితో ప్రతి చెరువు నిండేలా చూడాలి**

**మునుగోడు నియోజకవర్గ నీటి వనరులు వాటి లభ్యత, ఉపయోగం పై ఇరిగేషన్ అధికారులతో మండలాల వారీగా సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి**



**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, నవంబర్ 30:**
మునుగోడు నియోజకవర్గంలో చిన్న నీటి వనరులను పటిష్ట పరచడానికి సమగ్రమైన కార్యాచరణ రూపొందించి పనులను మొదలుపెట్టాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారులకు సూచించారు.శనివారం హైదరాబాదులోని తన నివాసంలో నీటిపారుదల అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లాడారు. భూమి మీద అత్యధిక ఫ్లోరైడ్ రక్కసివున్న ప్రాంతం మునుగోడు నియోజకవర్గమని ఇక్కడ కురిసే ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టి చెరువులకు మళ్ళించినట్లయితే భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం కొంత మెరుగుపడే అవకాశం ఉందని అన్నారు. నియోజకవర్గంలో ఉన్న 669 చెరువుల్లో గొలుసు కట్టు చెరువులకు నీరు వచ్చే ఫీడర్ ఛానల్ లను పటిష్టం చేయడంతో పాటు ఆయా చెరువులలో పేరుకుపోయిన పూడికను తీయడం, కట్టలను పటిష్టం చేయడం లాంటి పనులను విడతల వారీగా పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను కోరారు... దానికోసం డిసెంబర్ నెలలో చెరువులను పటిష్టం చేయడానికి సైట్ సర్వే పూర్తి చేసి అంచనాలు రూపొందించే పని పూర్తి చేయాలన్నారు. జనవరి మాసం నుండి జులై మాసం వరకు ఆరు నెలల్లో ఎంపిక చేసిన చెరువులను పటిష్టం చేయాలన్నారు.వర్షాకాలం రావడానికి ముందే చెరువులను పటిష్టపరిచేలా ప్రణాళికలు ఉండాలని విజ్ఞప్తి చేశారు. భూగర్భ జలాలను పెంచడానికి చెరువులతోపాటు వాగులపై ఎన్ని చోట్ల మత్తడి( మట్టితో నిర్మించే మినీ చెక్ డ్యాం) నిర్మాణాలతో పాటు వాగులపై ఎన్ని చోట్ల చెక్ డ్యాములు నిర్మించాలి, వెల్మకన్నే , శేషులేటి వాగు ఫీడర్ ఛానల్ పనుల పునరుద్ధరణ, గొలుసు కట్టు చెరువులతో పాటు మిగతా చెరువులలో నీటిని నింపడానికి కావలసిన వనరులను, చేపట్టాల్సిన పనులపై ఈ సమీక్ష సమావేశంలో చర్చించారు.మండలాల వారిగా కమిటీలు ఏర్పాటు చేస్తానని ఆ కమిటీల ద్వారా నీటిపారుదల అధికారులు సమన్వయం చేసుకుంటూ వర్షాకాలం వచ్చే సమయానికి ఎంపిక చేసిన చెరువులను నిర్దేశిత సమయంలో పూర్తిచేసేలా అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.విడతల వారీగా మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చెరువులను పటిష్ట పరచాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో నల్గొండ జిల్లా నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ వి అజయ్ కుమార్, ఎస్ ఈ లు వెంకటేశ్వర్లు, శ్రీధర్... ఈ ఈ లు మనోహర్, ఎలమందయ్య, రాములు తో పాటు ఆయా మండలాల డీఈ లు జేఈలు పాల్గొన్నారు.

# రైతులు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

**సీఎం రేవంత్ రెడ్డి ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం**



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
నూకలమర్రి గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి బట్టి విక్రమార్క పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శీనన్న చిత్రపటాలకు వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వకుళ భరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు అనంతరం గ్రామంలో సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు పాల్గొన్నారు.వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో 2 కోట్ల 33 లక్షల 72 వేల రూపాయలతో 33/11 కెవి సబ్ స్టేషన్ ను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంజూరు చేశారు సబ్ స్టేషన్ మంజూరు పట్ల గ్రామస్తులు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ మాజీ ఎంపిటిసి శంకరవ్వ రాములు శాఖ అధ్యక్షుడు పాలకుర్తి పరశురాం వంగపెల్లి మల్లేశం రోమాల ప్రవీణ్‌రాజు సంజీవ్‌సంపత్ మల్లయ్య శంకరయ్య రణధీర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ కాకతీయ స్కూల్లో బాలుడి మృతి

**మృత్యువుకు నిలయాలుగా మారుతున్న ప్రైవేట్ విద్యా సంస్థలు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**



ఒకవైపు ప్రభుత్వ విద్యాసంస్థలు నాసిరకం భోజనం తిని విద్యార్థులు ఆసుపత్రి పాలవుతుంటే మరోపక్క ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల యాజమాన్యం నిర్లక్ష్యం ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఇప్పటికే శ్రీ చైతన్య, మల్లారెడ్డి, కళాశాలలు విద్యార్థులు, విద్యార్థినిలు ఆత్మహత్యలకు పాల్పడ్డ ఘటనలు వెలుగు చూసాం.. తాజాగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాకతీయ పాఠశాలలో అనారోగ్యంతో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి మృతి చెందడం కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే..నిజామాబాద్ కాకతీయ స్కూల్లో బోధన్ కి చెందిన జశ్విత్ రెడ్డి 9వ తరగతి చదువుకుంటూ హాస్టల్లో ఉంటున్నాడు .గత మూడు రోజులుగా బాలుడు అనారోగ్యంతో బాధపడుతున్న,,కనీస సమాచారాన్ని స్కూల్ యాజమాన్యం పిల్లవాడిహో తల్లితండ్రులకి అందించకుండా, పిల్లవాడికి ఒక మాత్రఇవ్వకుండా నిర్లక్ష్యం వహించింది. పక్కనే 100 మీటర్ల దూరంలో పెద్దపెద్ద ఆస్పత్రులు ఉన్న బాలుడిని చికిత్స నిమిత్తం తీసుకొని వెళ్ళని స్కూల్ యాజమాన్యం. శుక్రవారం ఉదయం బాలుడి తల్లితండ్రులు స్కూల్ కి వచ్చిన బాలుడి దగ్గరకి తల్లిదండ్రులని అనుమతించకుండా వాగ్వాదనికి దిగిన యాజమాన్యం తర్వాత బలవంతంగా తల్లితండ్రులు బాలుడిని పక్కనే ఉన్న హాస్పిటల్ కి తరలించగాహోబాలుడు మృతి చెందినట్లుగా వైద్యులు వెల్లడించారు. . పిల్లవాడికి చదువుచెప్పమని స్కూల్ కి పంపిస్తే చంపి చేతుల్లో పెట్టారు అంటూ విద్యార్థి తండ్రి భాస్కర్ రెడ్డి కాకతీయ కళాశాల యాజమాన్యం, సిబ్బందిపై తీవ్రంగా మండిపడ్డారు. తన కుమారుడు అనారోగ్యంతో చనిపోలేదని, యజమాన్యం నిర్లక్ష్యం వల్ల చనిపోయాడని బాలుడు తండ్రి భాస్కర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలుని మృతి పట్ల విద్యార్థి సంఘాలు మౌనం పాటించడమే ఇంకా మత్తులబు ఏమిటో తెలియడం లేదు. ప్రతి విషయానికి స్పందించే విద్యార్థి సంఘాలు కాకతీయ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి చనిపోతే స్పందించకపోవడం పట్ల విద్యార్థి సంఘాల పనితీరుపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# ఆలయాల అభివృద్ధికి సహకరించాలి

**ఉప్పల్ గట్టు గుట్ట పైకి నూతనంగా నిర్మించిన రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి కోమటిరెడ్డిలక్ష్మీ రాజగోపాల్ రెడ్డి**





**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, నవంబర్ 30:**
భక్తి భావం కలిగినప్పుడే మానసిక ప్రశాంతత దొరుకుతుందని, ఆలయాల అభివృద్ధి కోసం సహాయ సహకారం అందించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం గట్టుప్పల్ మండల కేంద్రం శివారులోనీ ఉప్పల్ గట్టుగుట్టపై శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో నిర్వహించిన ఉత్సవ కార్యక్రమంలో భాగంగా రుద్రాభిషేకం, హెూమ పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. శివునికి,వీరభద్రస్వామికి వేద పండితులమంత్రోచ్చారణతో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి మాట్లాడారు ప్రతి ఆలయంలో పూజలు జరుగుతేనే గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉంటారని, ఆలయాల అభివృద్ధి కోసం తమ వంతు సహకారం ఎల్ల వేళలా ఉంటుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు జల్ల షణ్ముఖి, అధ్యక్షులు జల్లవెంకటేశం, కార్యదర్శి యోగానందం, చండూరు మాజీ ఎంపీపీ అవ్వారి గీత శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి చెరిపెల్లి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నామని జగన్నాథం, ఉపాధ్యక్షులు రావుల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు దండు యాదగిరి రెడ్డి, నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి జల్ల జగన్నాథం, గ్రామ శాఖ అధ్యక్షులు సామల యాదయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చెరిపెల్లి సత్తయ్య, నామని బుచ్చయ్య, కంచుకట్ల సంపత్, దోర్నాల అంజయ్య, దోర్నాల అశోక్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు పున్న కిషోర్, జల్ల అంజయ్య జల్ల నిత్యానందం ,పద్మశాలి సంఘం నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో సత్తా చాటిన గాంధీజీ విద్యార్థులు

**చెకుముకి టాలెంట్ టెస్టులో విజేతలను అభినందించిన ఎంఈఓ**



**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, నవంబర్ 30:**
తెలంగాణ జన విజ్ఞాన వేదిక ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు-2024 కార్యక్రమంలో భాగంగా బాలబాలికల విద్యా, విజ్ఞానం, వికాసం కోసం గత వారం నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో చండూరు మండలం నుండి స్థానిక గాంధీజీ విద్యాసంస్థలకు చెందిన పందిరి శివ ప్రియ (10వ తరగతి), శిరంశెట్టి అక్షర (9వ తరగతి), ఎం.ఇందు (8వ తరగతి) ముగ్గురు విద్యార్థులు మండల మొదటి స్థానం సాధించి ఈనెల 28వ తేదీన నలగొండ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో పాల్గొని జిల్లా స్థాయి తృతీయ స్థానం సాధించినారు. ఇట్టి విజేతలను మండల విద్యాధికారి ఉట్కూరి సుధాకర్ రెడ్డి మరియు ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయుటకు ఈ టాలెంట్ టెస్ట్ లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. నల్లగొండ జిల్లాలో మండల స్థాయిలో విజేతలైన 86 పాఠశాల విద్యార్థులు పాల్గొనగా గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు తృతీయ స్థానం సాధించారని మండల విద్యాశాఖ తరపున విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, గాంధీజీ విద్యాసంస్థల యాజమాన్యంను మరియు ఉపాధ్యాయులను అభినందిస్తున్నానని తెలిపారు. ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండేలా తమ పాఠశాలలు తీర్చిదిద్దుతున్నాయని, భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని దానికి తగిన విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, రఘు సురేష్, ప్రిన్సిపల్స్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
కేటీఆర్, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ కుట్రపన్ని ప్రభుత్వంపై ఫుడ్ పాయిజనింగ్ చేయించి దుష్ప్రచారం చేస్తున్నారు.కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ..
రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రిటైర్డ్ బ్యూరోక్రాట్, ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ తో కలిసి ప్రభుత్వంపై కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.
ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ ఆదరణ చూసి ఇక బిఆర్ఎస్ పార్టీ అంతరించిపోతుందని భయపడి కాంగ్రెస్ పథకాలపై దుష్ప్రచారం చేస్తున్నారు.రైతు భరోసా ఇచ్చాము.. ఒకే దఫా 19 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి 70 శాతం మంది రైతులకు లబ్ధి పొందేలా చేశాం ఇంకా 3 వేల కోట్లు రుణము చేయబోతున్నాం.దీనిపై కూడా రైతులకు రుణమాఫీ కాలేదని కుట్ర పన్నుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు ప్రాముఖ్యత ఇస్తూ సంక్షేమ హాస్టల్స్ లో డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచడం తో పేద విద్యార్థులలో విద్య పట్ల ప్రభుత్వ చర్యల పట్ల ఆసక్తి, విశ్వసనీయత పెరిగింది.. దీన్ని దెబ్బతీసి ప్రభుత్వ ప్రతిష్ఠతను దిగజార్చేందుకు విద్యార్థులలో ఆత్మ స్టైర్యాన్ని దెబ్బతీసేందుకు బిఆర్ఎస్, ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ చేస్తున్న భారీ కుట్ర నే ఈ ఫుడ్ పాయిజన్..అధికారంలో ఉన్నపుడు బిఆర్ఎస్ నాయకులు ఇష్టమున్నట్టు దోచుకున్నారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడి దోచుకొని నాశనం చేసిన బిఆర్ఎస్. లక్షల కోట్ల అప్పులు చేసి ఆర్థికంగా రాష్ట్రాన్ని దివాళా తీశారు.
ఇచ్చిన హామీల.ప్రకారం మహిళలకు బస్ ఉచిత ప్రయాణాలు, 200 యూనిట్ల కరెంట్, 500 రూపాయలకే సిలిండర్, ఆరోగ్య శ్రీ పథకాలు లాంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు. పట్టణ యువజన అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్. లీగల్ సెల్ అధ్యక్షులు దేవరాజు గౌడ్. కౌన్సిలర్ ప్రసాద్. యువజన కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్(చందు) పంతులు శీను తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల టీచర్స్ ఓటరు నమోదు 9 వ తేది గడువు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వివిధ పార్టీ ల ప్రతినిధులతో ఆర్డీవో రాజేశ్వర్



వేములవాడ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల టీచర్స్ ఓటరు నమోదు కార్యక్రమం ఆఖరు తేది డిసెంబర్ నెల 9 వరకు ఎస్ రాజేశ్వర్ వేములవాడ రెవెన్యూ అన్ డివిజనల్ అధికారి .వేములవాడ అర్బన్ తాసిల్దార్ కార్యాలయంలో ఈ రోజు మధ్యాన్నము 12.00 గంటలకు వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన వివిధ రాజకీయ పార్టీల నేతలతో రాజేశ్వర్ వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి సమావేశాన్ని నిర్వహించారు ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ఇప్పటి వరకు నియోజకవర్గం లో 3098 మంది పట్టభద్రులుగా 168 మంది టీచర్స్ గా నమోదైనారని ఆర్డీఓ గారు తెలిపారు ఎమ్మెల్సీ పట్టభద్రుల టీచర్స్ ఓటరు నమోదు గడువు డిసెంబర్ 9 వ తేది వరకు ఉన్నందున హర్హులైన పట్టభద్రులు టీచర్స్ ఓటరు నమోదు చేసుకోవాలని ఆర్డీఓ గారు పట్టభద్రులను టీచర్స్ ను కోరారు ఇట్టి సామావేశమునకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు నిత్యానందరావు కాంగ్రెస్ పోలాస నరేందర్ బిఅర్ఎస్ పిన్నింటి హన్మాండ్లు బిజేపి సిహెచ్ రామస్వామి గౌడ్ టిడిపి పార్టీల నేతలతో పాటుగా వేములవాడ మున్సిపల్ కమీషనర్ జి అన్వేష్ మరియు ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ తది తరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పి శ్రీమతి సిహెచ్. సింధు శర్మ**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని ( డిసెంబర్ 1వ తేది నుండి 07 వ తేదీ వరకు) పాటు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ సిహెచ్.సింధు శర్మ ఐ.పి.ఎస్ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం రూరల్ మండల అధ్యక్షునిగా దానే తిరుపతి



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం అధ్యక్షునిగా అచ్చన్నపల్లి గ్రామానికి చెందిన దానే తిరుపతిని నియామకం చేశారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మేకల పరశురాములు నియామక పత్రాన్ని అందజేశారు. అనంత్‌రం నూతనంగా ఎన్నికైన దానే తిరుపతి మాట్లాడుతూ బీసీ ఐక్యత సంక్షేమం కోసం పాటుపడుతనని అన్నారు. బీసీలు రాజకీయంగా ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు గాజర్ల దేవరాజు బుగ్గయ్య దానే వేణు శాలువాతో ఘనంగా సన్మానించారు.

# ‘ ఓపెన్ స్కూల్ స్పెషల్ అడ్మిషన్స్'కు దరఖాస్తులు ఆహ్వానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



పాల్వంచ: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ స్పెషల్ అడ్మిషన్స్‌కు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ ఏ.ఐ. కోఆర్డినేటర్ జి. భాస్కర రావు శనివారం నాడు ఒక ప్రకటనలో తెలియజేసినారు. చదువుపై ఆసక్తి ఉండి మధ్యలో మానేసినవారు, వ్యాపారస్తులు, ప్రమోషన్స్ పొందగోరేవారు, గృహిణిలు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఆసక్తి గల అభ్యర్థులు డిసెంబర్ 2 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు 9866806532 నంబర్ను సంప్రదించాలని తెలియజేసినారు.

# కేంద్ర మంత్రిని కలిసిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి



**ఆర్మూర్ నవంబర్ 30 :**
ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి డిల్లీ లో కేంద్ర రోడ్డు రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కారీ ని కలిసి నియోజకవర్గంలో రోడ్ల గురించి నియోజకవర్గం నుండి నిర్మల్ కు నాలుగు లైన్ల రహదారి కోసం విన్నవించడం జరిగింది. నందిపేట్ నుండి నవిపేట్ వరకు నాలుగు లైన్ల రోడ్డు ఆర్మూర్ నుండి నందిపేట్ మీదుగా నిర్మల్ వరకు రోడ్డు విస్తరణ చేయాలని కేంద్రం నుండి లింక్ రోడ్లు వంతెనల నిర్మాణం కొరకు నిధులు ఇవ్వాలని మంత్రి ని కోరడం జరిగింది. అతి త్వరలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ బిజెపి ఎమ్మెల్యేలు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# పట్టభద్రులకు సువర్ణ అవకాశం

**నవంబర్ 23 నుంచి డిసెంబర్ 9 వరకు అవకాశం**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుకు మరో అవకాశం. పట్టభద్రుల ఓటరుగా నమోదు కోసం వెబ్‌సైట్ ద్వారా ఫారం-18 పూరించి ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చు. లేదా స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఫారం-18 పూరించి డిగ్రీ సర్టిఫికేట్, ఆధార్, ఓటరు గుర్తింపు కార్డు జిరాక్సులను అందచేసి మ్యాన్‌వల్‌గా కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. నవంబర్, 2021 లోపు డిగ్రీ పూర్తయిన వారు అర్హులు.

# ఘనపూర్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

**విద్యాశాఖను ముఖ్యమంత్రి దగ్గర పెట్టుకొని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం సరికాదు.**

**విద్యార్థులబిప్రాణాలుబిపోతున్న పట్టించుకోరా విద్యా కమిషన్ ఎక్కడ.**

**ఎండి యూనస్ జనగన జిల్లా కన్వీనర్ ఏఐఎస్ఎఫ్.**



స్టేషన్ ఘన్ పూర్ నీలగిరి వార్తలు.

విద్యాశాఖ మంత్రి లేకుండా సంవత్సరం పాలనా విద్యావ్యవస్థపై సమీక్షా ఏది? గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తో అస్వస్థకు గురవుతున్నారు వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు (ఏఐఎస్ఎఫ్) (ఎస్ ఎఫ్ ఐ )(పి డి ఎస్ యు) నవంబర్ 30న ప్రభుత్వ పాఠశాలల బంద్ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు ఘనపూర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలు బంద్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రామ్ బాబు, సాయి, మహి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల బంద్ విజయవంతం

**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**

**ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్**




ముదిగొండ నీలగిరి వార్త నవంబర్ 30

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల చేపట్టినటువంటి బంద్ విజయవంతంగా జరిగిందని వారు తెలిపారు.అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత నెలరోజులు నుంచి రోజుకు ఒక పాఠశాలలో రోజుకొక హాస్టల్లో గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయ్యి విద్యార్థులు హాస్పిటల్ పాలవుతున్నారని అలాగే ఇద్దరు విద్యార్థులు మరణించారని వారు తెలియజేశారు..రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి ఫుడ్ పాయిజన్ అయితున్న ఇప్పటికి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లును విడుదల చేయాలని వారు కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే నాణ్యమైన భోజనం అందించకపోయినా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సిహెచ్ రాజు,ఇరుకు నాగశ్రీను, రియాజ్, వేల్పుల పండు, బోళ్ల నాగరాజు, కార్తీక్, మహేష్, నాగచైతన్య, అజయ్, తిలక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉర్సు వేడుకలు ప్రారంభం



ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 30:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండల పరిధిలోని సత్యనారాయణపురం శివారులో రెండు రోజులు పాటు హజరత్ నాగోల్ మీరా మౌలా చాన్ దర్గాలో 22వ ఉరుసు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైనవి. మొదటి రోజు స్థానిక రెండవ నెంబర్ బస్తీ దర్గా నుండి సత్యనారాయణపురం అడవి ప్రాంతంలో ఉన్న దర్గాకు చాదర్ (గంధం) భారీ ప్రదర్శనగా తీసుకువెళ్లారు. శనివారం ప్రారంభమైన ఉర్సు ఉత్సవాలను దర్గా మాలిక్ లక్ష్మీనారాయణ , ఆయన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు . తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, చతీష్ గాడు, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, కర్ణాటక, ఒరిస్సా, రాష్ట్రాల నుండి కూడా ఈ ఉర్సు ఉత్సవాలకు వేలాదిగా భక్తులు తరలివచ్చి వారి మొక్కులు తీర్చుకుంటారు. ప్రాంతాలకు ,రాష్ట్రాలకు, కుల మతాలకు మతసామరస్యానికి ప్రతీకగా ఈ ఉత్సవాలు జరుగుతూ ఉంటాయి. దర్గాలో ప్రతి సంవత్సరం శ్రీరామనవమి, తో పాటు పట్టాభిషేకం కూడా ఘనంగా నిర్వహిస్తారు. డిసెంబర్ 1న ఆదివారం నాడు నెంబర్ 2 బస్తి దర్గా నుండి సత్యనారాయణపురం దర్గా వరకు భారీ జూలుస్ తో ఉదయం ఎనిమిది గంటలకు బయలుదేరి పట్టణంలో పలు పురవీధులు వెంట ఊరేగింపుగా వెళ్లి సత్యనారాయణపురం దర్గాకు చేరుస్తారు, అనంతరం దావత్ హాజరత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు, సాయంత్రం 6 గంటలకు సలామి, ఏడు గంటలకు ఖావ్వాలి నిర్వహిస్తారు.

ఉర్సు వేడుకలలో ప్రత్యేక ఆకర్షణలు

ఉరుసు మహోత్సవానికి వచ్చే భక్తుల కోసం ఆధ్యాత్మిక, చల్లని వాతావరణంలో, భక్తులకు ఆహ్లాదాన్ని ఇచ్చే విధంగా, వినోదాన్ని కలిగించే ఏర్పాటు చేస్తారు. అడవి మార్గంలో చుట్టూ పచ్చని చెట్లు మధ్య భారీ సెట్టింగ్ లతో, ఏర్పాట్లు చేస్తారు. ఆ భారీ సెట్టింగ్లు భక్తులను ఆకట్టుకుంటాయి. ప్రదర్శనలో గుర్రపు బగ్గీలు, వంటలు ఏనుగులు, డప్పు వాయిద్యాలవారు, కొమ్ము బుర్ర వాయిద్యాలు, అయ్యప్పలు, దర్గా మాలిక్ లక్ష్మీనారాయణ కమిటీ సభ్యులు వేల సంఖ్యలో పాల్గొని జూలుస్ నిర్వహిస్తారు. మర్సిలా జెర్సీలా విన్యాసాలు మైమరిపిస్తాయి, కేరళ డప్పు వాయిద్య బృందం నిర్వహించే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. పూర్తి ఏజెన్సీ ప్రార్థమైన ఆదివాసి సంస్కృతి ఉట్టిపడేలా వేషధారణలు ఉంటాయి. పురవీధుల ప్రధాన కూడళ్లలో కోలాటం నృత్యాలు పరవశింపజేస్తాయి. మొదటి రోజు శనివారం సాయంత్రం చాదర్ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



శనివారం కలెక్టరేట్ లో జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్ జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి లతో కలిసి కలెక్టర్ అధికారులతో డిసెంబర్ 1 నుండి 9వ తేది వరకు ప్రజాపాలన విజ యోత్సవాల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన విజయోత్సవాలలో ప్రజా ప్రతినిధులను భాగస్వాములు చేస్తూ ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన తేదీల్లో ప్రణాళికా బద్ధంగా వారి శాఖల ద్వారా కార్యక్రమాలను నిర్వహిం చి రోజువారీ నివేదికల డాక్యుమెంటరి సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలను, జంక్షన్లను విద్యుద్దీకరించాలని అన్నారు.ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.డిసెంబర్ 1 న తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంవత్సరంలో సాధించిన లక్ష్యాలపై విద్యా శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక, ఉన్నత, ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయిల్లో వకృత్వా, వ్యాసరచన పోటీలు , క్రీడల శాఖ ద్వారాహా2కె రన్ నిర్వహించాలని అన్నారు. డిసెంబర్ 2న ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, డిసెంబర్ 3న జిల్లాలోని జిడబ్ల్యూ ఎంసీ, నర్సంపేట, వర్ధన్నపేట, మునిసిపాలిటీ లలో అర్బన్ డే ఘనంగా నిర్వహిస్తూ పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం, ఆరోగ్య శిబరాలు, గార్బేజ్ వల్నేరబుల్ పాయింట్స్ వద్ద రంగోలి, కార్మికులకు పిపిఈ కిట్లు అందజేయాలని, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ 4న అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం, పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ వాక్ నిర్వహించాలని అన్నారు. డిసెంబర్ 5న ఇందిరా మహిళ శక్తి కాంటీన్ లను ప్రారంభించాలని మహిళా సంఘాలలో చర్చ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 6న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం, 244 సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన ఉంటుందని అన్నారు.డిసెంబర్ 7 నుంచి 9 వరకు హైదరాబాదులో ఘనంగా వేడుకలు జరుగుతాయని అన్నారు. ఈ సమావేశంలో డీఈఓ జ్ఞానేశ్వర్, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డిపిఓ కల్పనా, డి వై ఎస్ ఓ సత్య వాణి,అదనపు కమిషనర్ జోనా, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవులందరికి భగవద్గీత

నర్సంపేట నీలగిరి వార్త.



స్థానిక ఉప్పరపల్లి గ్రామం శనివారం కార్తీక మాసం చివరి రోజు పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి ఆధ్వర్యంలో శ్రీ రామలింగేశ్వర స్వామి, దేవస్థానం లో సాయంత్రం 5:30 నుండి చివరి రోజున విద్యార్థులకు గ్రామస్థులకు మహిళలకు భాగద్గీత గ్రంధావిష్కరణ వితరణ ఘనంగా జరిగింది, కార్యక్రమం లో ధర్మాచార్య దాస్యం రంగనాథ స్వామి మాట్లాడుతూ మానవాళికి విద్యార్థి దశలోనే భగవద్గీత చదువాలని పుస్తక పఠనం వల్ల స్ఫూర్తి పోంది ఆత్మ విశ్వాసం తొ ముందుకు వెళ్లొచని సమాజంలో ఆధ్యాత్మిక విశ్వాసం కలిగే విధంగా ఈ గ్రంధం కల్పవృక్షములా వ్యక్తి కీ జాలి దయ కారదీక్ష ఐకమత్యం ఉత్సహం సమసమాజ భావన మెదడు ఎన్నో రకాల వికాసాన్ని పొడడానికి ఒక అక్షయ పాత్ర భగవద్గీత అని చెప్పారు, రామలింగేశ్వర భజన మండలి శ్రీ వానిశ్రీ గారు రామ భజన కీర్తనలు భక్తులచే పారాయణం చేశారు, కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ ఉడుగుల. వేణు కమిటీ బృందం ముగింపు వేడుకలు పూర్తి చేశారు, అర్చకులు సోమేశ్వర శర్మ భగవద్గీత గ్రంథ వితరణ తీర్థ గోష్టి తొ కార్యక్రమం ముగిసింది.పుస్తకం రామ భజనలు సుందరంగా పూలతో శివ లింగాన్ని త్రిషూల, ఢమరుకం ముగ్గులతో బంతి పూలు దేదీప్యమానంగా మహిళలు ప్రమీద దీపలను వెలిగించి అలంకరణ చేసి కుంకుమ పూజల్లో పాల్గొన్నారు అర్చకులు జన్నంపెల్లి. సోమేశ్వర శర్మ, రంగనాథ స్వామి దర్మాచార్య ఘనంగా నిర్వహించారు, ఆనంతరం మహిళలు దీపడానాలు పురోహితులకు ఇచ్చారు,, ఆనంతరం భగవద్గీత గ్రంధాలు ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరిగింది, కార్యక్రమం లో భక్తులకు తీర్థ ప్రసాధ వితరణ చేసి కార్యక్రమం 4 వరోజు ముగిసింది.

# 3న అర్బన్ డేను ఘనంగా నిర్వహించాలి

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి.**

**కమిషనర్ అశ్విని తానాజీవాకడే తో కలిసి అర్బన్ డే నిర్వహణపై దిశా నిర్దేశం చేసిన మేయర్.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

డిసెంబర్ 3వ తేదీన బల్దియా వ్యాప్తంగాబిపట్టణ దినో త్సవాన్ని (అర్బన్ డే) ను వైభవంగా నిర్వహిం చు టకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని నగర మే యర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశిం చారు. శనివారం మేయర్ ఛాంబర్ లో జి డబ్ల్యు ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి అర్బన్ డే నిర్వహణపై అన్ని శాఖల వింగ్ అధికారుల తో మేయర్సమావేశమై సమర్థవంతంగా నిర్వహిం చుటకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మేయర్ రాష్ట్రంలో ప్రజా పాలనకు ఏడాది పూర్తి కావస్తున్న సం దర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా డిసెంబర్ 3న అర్బన్ డే ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయ భవనం తో పాటు, సర్కిల్ కార్యాలయాలను హనుమకొండ వరంగల్ జిల్లా కేంద్రాలలోని జిల్లా కలెక్టర్ల కార్యాల యాలు, కోర్టులను, మహా నగరంలోని కూడలీలను ఆ రోజున విద్యుదీకరించాలన్నారు. డిసెంబర్ 3వ తేదీన ఉదయం 2కె రన్ నిర్వహించాలని, అదే రోజు ఉదయం 10 గంటలకు బల్దియా ప్రాంగణంలోని ఇండోర్ స్టేడి యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య శిబిరం ఏర్పాటుచేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు ఆరోగ్య రక్షక పి పి ఈ కిట్లను అందజేయల న్నారు. ప్రజా ప్రతినిధులను, కార్పొరేటర్ లను భాగస్వా ములు చేస్తూ విజయోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలన్నారు కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ అధికారులకు కేటాయించిన బాధ్యతలను నిబద్ధతతో చేపట్టి అర్బన్ డే ఉత్సవా లను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశం లో అదనపు కమిషనర్ జోనా, ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి, ఉప కమిషనర్లు రవీందర్, కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి, ఎం హెచ్ ఓ, డాక్టర్ రాజేష్, హార్టికల్చర్ అధికారి రమేష్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, టీఎంసీ రమేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు డి ఈ లు,ఏ ఈ లు సంబంధిత వింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

స్టేషన్ ఘన్ పూర్ నీలగిరి వార్త.



ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను శనివారం మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట సరుకులు కూరగాయలను పరిశీలించి శుచీ, శుభ్రత తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. విద్యా బోధన, భోజన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా ర్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని భోజన నిర్వాహకులకు సూచించారు. అనంతరం తరగతి గదిలోని డిజిటల్ క్లాస్ బోర్డును పరిశీలించి విద్యార్థుల కు సిలబస్ ఎంత వరకు పూర్తి అయిందని ప్రశ్నించారు. ప్రధానంగా పాఠశాల పరిసరాలతో పాటు విద్యార్థులు నిద్రించే గదులు, టాయిలెట్లు, వంటశాలల్లో పరిశు భ్రతకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలన్నారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు, నీరు చేరి దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు వడ్డించే ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, మంచినీటి ప్లాంట్లను ఎప్పటికప్పుడు శు భ్రపరుస్తూ రక్షిత మంచినీరు అందించాలన్నారు. సకాలంలో సిలబస్ను పూర్తిచేసి ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ విషయాల్లో ఎవరైనా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వీర్నపల్లి కేజీబీవి స్కూల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అదనపు గదులకి శంకుస్థాపన

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం మద్దిమల్ల తండా గ్రామంలో 1 కోటి 14 లక్షలతో నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణనికి వీర్నపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీలో 3 కోట్లు 25 లక్షలతో అదనపు తరగతు గదులు ప్రయోగశాలల నిర్మాణనికి ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి తో కలసి శంకుస్థాపన చేశారు అనంతరం విద్యార్థులతో ఏమైనా సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు నాణ్యమైనభోజనం అందించాలని పేర్కొన్నారు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వారు చదువుతోపాటు ఆటల్లో రాణించేలా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్ రాజన్న జిల్లా కేజీబీవీల ఇన్చార్జి పద్మజ వీర్నపల్లి ఎస్ ఓ పద్మ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు డ్రెస్ కోడ్ అందజేత



రంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ మహానగర పాలక సంస్థ వారి ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం కార్పొరేటర్ కార్యాలయం నందు 21 డివిజన్ కార్పొరేటర్ ఎండీ పురాన్ మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు " డ్రెస్ కోడ్" అందజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్స్పెక్టర్ ధరమ్ సింగ్ గారు మున్సిపల్ జవాన్లు అఫ్జల్ షరీఫ్. సుంచు రాజేశ్వర్ ,పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మాలోత్ వాల్యా నాయక్‌కు నివాళులు

**జిల్లా కాంగ్రెస్ నాయకులు బాదావత్ సైదులు నాయక్**



ఖమ్మం( వైరా ), నీలగిరి వార్త నవంబర్ 30:

కొత్తగూడెం నియోజకవర్గం కారుకొండ రామవరం గ్రామంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నయ్య మాలోత్ వాల్య నాయక్ ఇటీవల మృతి చెందారు. శనివారం దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదావత్ సైదులు నాయక్ హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట గుగులోతు సంతు, గుగులోతు మంగ్యా, భూక్యా కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# పమ్మిలో ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం



ముదిగొండ నీలగిరి వార్త నవంబర్ 30

ముదిగొండ మండల పరిధిలోని పమ్మి చెన్నకేశవ ఆలయంలో అదే గ్రామానికి చెందిన అయ్యప్పస్వామి మాలధారణ స్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని జగ్గయ్యపేట రాధా కృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో శనివారం పమ్మి చెన్న కేశవ ఆలయంలో ఘనంగా నిర్వహించారు.అయ్యప్ప స్వాములు శరణు ఘోషలు, సంకీర్తనలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.13 మంది అయ్యప్ప స్వాము లకు ఇరుముడి కట్టించుకుని శబరి యాత్రకు బయలుదేరారు.అనంతరం భక్తులు అయ్యప్ప స్వాములు తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు అయ్యప్ప స్వాములు గురుస్వామి ఉదయ్, పంజాల రాజేష్ గౌడ్, సాయి,సంతోష్, యేసొబు,అజేశ్,మహేష్, కన్నె స్వామి ఉపేందర్,సురేష్, నాగేశ్వరరావు, రుషి,పల్లవి,సాయి,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కూరపాటి ప్రదీప్ జన్మదిన వేడుకలు



ఖమ్మం, నీలగిరి వార్త నవంబర్ 30:

నగరంలోని స్థానిక ముస్తఫా నగర్ మర్యాద రామన్న క్యాంటరింగ్ అండ్ ఈవెంట్ ఆధ్వర్యంలో డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ కూరపాటి ఉదయ్ మాట్లాడుతూ.. డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తుపాకుల శ్రీను,కూరపాటి రామారావు,కూరపాటి మురళి,చెల్ల ప్రతిభ రెడ్డి ,చిలుకూరి ఉపేందర్,సుంకరనేని శరత్,ఎర్రగోర్ల సురేష్,బయాన లక్ష్మణ్,గంగుల కృష్ణ,బానోత్ శ్రీనివాస్ నాయక్ ,బొజ్జగాని రామకృష్ణ,షెక్ సలీం పాషా తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా విజయోత్సవ సాంస్కృతిక ప్రత్యేక కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 30:

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాలలో భాగంగా నేడు (ఆదివారం) ఖమ్మం రూరల్ నాయుడుపేట చౌరస్తా వద్ద గల టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో సాయంత్రం 6.00 గంటల నుండి అంతడుపుల నాగరాజు బృందంచే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించ బడుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

